




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 299, పేజీలు - 08

శుక్రవారం, ఏప్రిల్ 17, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD









## మద్దతు ఇవ్వకుంటే
# మనుగడ ఉండదు

### - లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

- మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్‌లో వివక్ష ఉండదని ప్రధాని హామీ
- ఉత్తర, దక్షిణ రాష్ట్రాలనే తేడా లేకుండా న్యాయం చేస్తామని ప్రకటన
- ఈ అంశంపై రాజకీయం చేయవద్దని విపక్షాలకు సూచన
- మహిళా రిజర్వేషన్ల క్రెడిట్ మీరే తీసుకోవచ్చని విపక్షాలకు ఆఫర్
- 2029 నాటికి కోటాను అమలు చేయకపోతే మహిళలను ఒప్పించలేమని వ్యాఖ్య

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ రాజకీయాల దిశ, దశను మార్చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ జనాభాలో సగభాగమైన మహిళలు నిర్ణయాధికార ప్రక్రియలో పాలుపంచుకోవడం ద్వారా దేశానికి కొత్త దిశానిర్దేశం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కీలక బిల్లును గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026, డీలిమిటేషన్ బిల్లు, 2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2026లను సభ ముందు ఉంచారు. అయితే, ఈ బిల్లును ప్రవేశపెట్టే సమయంలో విపక్షాలు మూజువాణి ఓటింగ్‌ను అంగీకరించలేదు. ఓట్ల విభజన (డివిజన్)కు పట్టుబట్టడంతో సభలో ఓటింగ్ నిర్వహించాల్సి వచ్చింది. బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 251 ఓట్లు, వ్యతిరేకంగా 185 ఓట్లు పోలైనట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సాధారణంగా లోక్‌సభలో మూజువాణి ఓటు ద్వారానే తీర్మానాలు ఆమోదిస్తారు. కానీ, ఫలితంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పుడు సభ్యుల కోరిక మేరకు డివిజన్ నిర్వహిస్తారు. ఆటోమేటిక్ ఓట్ రికార్డర్ వ్యవస్థ ద్వారా ఈ ప్రక్రియను పూర్తిచేశారు. ఆ తర్వాత ఓటు స్లిప్పుల ద్వారా జరిగిన ఓటింగ్‌లో మొత్తం 333 మంది సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రధాని మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించే శక్తులను దేశంలోని మహిళలు ఎన్నటికీ క్షమించరని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఎవరైతే ఈ బిల్లును అడ్డుకుంటారో, వారు సుదీర్ఘకాలం పాటు భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అని ఆయన హెచ్చరించారు. గతంలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే ఏ విషయంలోనైనా అడ్డుపడిన ఏ ఒక్కరినీ మహిళలు వదిలిపెట్టలేదని ఆయన గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్లు

2లో..

## దక్షిణాది రాష్ట్రాల్లో 50 శాతం
# సీట్ల పెంపు

### - ఏ రాష్ట్రంలో ఎన్ని పెరుగుతాయో చెప్పిన అమిత్ షా



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పార్లమెంటు వేదికగా దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసే అత్యంత కీలకమైన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో చారిత్రాత్మక ప్రకటన చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో గూడుకట్టుకున్న అభద్రతా భావాన్ని తొలగిస్తూ, ఏ ఒక్క రాష్ట్రానికీ ప్రాతినిధ్యం తగ్గకుండా ఉండేలా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విన్-విన్ ఫార్ములాను ఆయన సభ ముందుంచారు. కేవలం జనాభా ప్రాతిపదికన మాత్రమే కాకుండా, సమాఖ్య స్ఫూర్తిని కాపాడేలా అడుగులు వేస్తున్నామని ఆయన ప్రకటించారు. దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేలా పునర్విభజన

2లో..

## ఆదాయార్జన శాఖలు
# రెవెన్యూ లక్ష్యాలను చేరుకోవాలి

### - జీఎస్డీపీ లక్ష్యాలపై సూక్ష్మస్థాయి ప్రణాళికలు



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు వీలుగా మైక్రో, మాక్రో స్థాయిలో ప్రణాళికలు అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా పూర్తి స్థాయి ఉత్పాదకతను చేరుకోవాలని ఆర్థికశాఖకు సూచించారు. 15 శాతం మేర వృద్ధి రేటు లక్ష్యాన్ని చేరుకునేలా క్షేత్రస్థాయి వరకూ ఈ ప్రణాళికల్ని సమర్థంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్థిక శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నీరు, విద్యుత్ లాంటి వనరుల్ని వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైనంత మేరకు అందిస్తున్నామని.. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉత్పాదకత పెంపు దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఉన్నా విద్యుత్ ఛార్జీలు

2లో..

## తెలంగాణను
### పాకిస్తాన్‌లా విడదీశారు!

### - లోక్ సభలో బీజేపీ ఎంపీ తేజస్వీ షాకింగ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) లోక్‌సభ, అసెంబ్లీనియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై పార్లమెంట్‌లో చర్చసందర్భంగా విపక్షాల ఆరోపణలను అధికార బీజేపీ తిప్పికొట్టే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనపై బీజేపీ యువ ఎంపీ తేజస్వీ

2లో..

# తెలంగాణ కులగణన తుది రిపోర్ట్

### - అతిపెద్ద సామాజిక వర్గంగా మాదిగలు - ఓసీల్లో రెడ్డి, ఎస్టీల్లో లంబాడీలు టాప్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వేను పూర్తి చేసి రికార్డు సృష్టించింది. కుల గణను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసిన రాష్ట్రంగా నిలిచింది. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా అత్యంత పారదర్శకమైన పద్ధతుల్లో ఈ కుల గణన ప్రక్రియను పూర్తి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. సమాజంలో సమానత్వం సాధించడానికి కులగణన వంటి కీలక నిర్ణయాలు అవసరమని ఈ క్రమంలో ఈ నివేదిక ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తుంది అని ప్రభుత్వం పేర్కొంది.

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సర్వేను కేంద్రప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి అని మందబాలంతో కాకుండా శాస్త్రీయంగా జనగణన చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది.

#### 97.10 శాతం సర్వే పూర్తి

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక,ఆర్థిక, విద్య, రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా మొత్తం కోటి 12 లక్షల 36 వేల 849 కుటుంబాలను సందర్శించి సర్వే చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. అంటే దాదాపు 97.10 శాతం సర్వేను పూర్తి చేసినట్లు తెలిపింది. ఈ చారిత్రాత్మక సర్వేలో ఒక లక్షా మూడు వేల మంది ప్రభుత్వ సిబ్బందిని భాగస్వాములను చేసి, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి 'సెల్ఫ్ డిక్లరేషన్' పద్ధతిలో సమాచారాన్ని సేకరించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ సర్వే ద్వారా మొత్తం 3 కోట్ల 55 లక్షల 50 వేల 759 మంది జనాభా వివరాలను పకడ్బందీగా క్రోడీకరించారు. తాము సేకరించిన ఈ ప్రామాణికమైన డేటాను పబ్లిక్ డొమైన్‌లో పొందుపరిచినట్లు ప్రభుత్వం తెలిపింది.



2లో..

## తేజస్వీ మాటల్లో అంతరార్థం వేరే ఉంది

### - తేజస్వీసూర్య వ్యాఖ్యలపై రామచందర్ రావు క్లారిటీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నియోజకవర్గాల పునర్విభజనపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణలో తీవ్ర ఆందోళనలకు కారణం అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ విభజనను భారత్, పాక్ దేశాల విభజనతో పోల్చుతూ తెలంగాణను తీవ్రంగా అవమానించారంటూ రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా మండిపడుతున్నాయి. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తాజాగా

2లో..

# తేజస్వీసూర్యపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ఫైర్

### - తెలంగాణను అవమానించారని ఆగ్రహం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) లోక్‌సభ వేదికగా నియోజకవర్గాల పునర్విభజన చర్చలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చిచ్చు రేపాయి. తెలంగాణ ఏర్పాటు, విభజన ప్రక్రియపై ఆయన చేసిన వ్యాఖ్యలను ఇటు అధికార కాంగ్రెస్, అటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ముక్తకంఠంతో ఖండించాయి.

#### తేజస్వీ సూర్య అసలు ఏమన్నారు?

లోక్‌సభలో ప్రసంగిస్తూ తేజస్వీ

2లో..



## ఏపీలో ఇంటింటి
# గణన ప్రారంభం

### - స్వీయ నమోదు ప్రక్రియను ఆరంభించిన సీఎం చంద్రబాబు

2లో..



## గృహిణులకు రూ.2,500,
## నిరుద్యోగులకు రూ.4,000

### - భారీ హామీలతో 'టీవీకే' మానిఫెస్టో ఆవిష్కరించిన విజయ్

చెన్నై (ప్రశ్న న్యూస్) నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన విజయ్, తన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీని రాబోయే ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, భారీ సంక్షేమ పథకాలు, టెక్నాలజీ ఆధారిత పాలన హామీలతో కూడిన పార్టీ మేనిఫెస్టోను గురువారం సాయంత్రం విడుదల చేశారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా,



2లో..

# 'సన్' చలన అలర్ట్

### - తెలంగాణలో మూడు రోజులు జాగ్రత్త!

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గత మూడు నాలుగు రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ ఉష్ణోగ్రతలను అసాధారణ స్థాయికి తీసుకెళ్తున్నాడు. రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతాల్లో జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా ఆదిలాబాద్, హైదరాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాల్లో సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రతలు అదనంగా నమోదు అవుతున్నాయి. పరిస్థితి తీవ్రతను గమనించిన వాతావరణ శాఖ రాష్ట్రంలోని దాదాపు 20 జిల్లాలకు ఆరెంజ్



2లో..

## ఇరాన్‌కు మరోసారి అమెరికా వార్నింగ్

### - ఒప్పందం కుదరకపోతే ఇంధన వనరులే టార్గెట్!

న్యూయార్క్ (ప్రశ్న న్యూస్) అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరాయి. ఇరాన్‌పై కఠినమైన నావికాదళ దిగ్బంధనాన్ని అమలు చేస్తున్నామని, తెలివిగా నిర్ణయం తీసుకోవాలని గురువారం అమెరికా తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. అవసరమైతే సైనిక చర్యను మరింత తీవ్రతరం చేయడానికి తమ బలగాలు 'లాక్ అండ్ లోడ్'తో సిద్ధంగా ఉన్నాయని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పష్టం చేశారు. పెంటగాన్‌లో



2లో..

# మద్దుతు ఇవ్వకుంటే మనుగడ ఉండదు

అనేది ప్రభుత్వం ఇచ్చే బహుమతి కాదని, అది వారి హక్కు అని ఆ స్పష్టం చేశారు. సుమారు 25-30 ఏళ్ల క్రితమే ఈ ఆలోచన వచ్చినా, అమలులో జరిగిన ఆలస్యాన్ని ప్రధాని ప్రస్తావించారు. ఆనాడే దీనిని అమలు చేసి ఉంటే బాగుండేదని, అయితే ఇప్పుడు దీనిని ఒక పరిణతి చెందిన దశకు తీసుకువచ్చామని చెప్పారు. దశాబ్దాలుగా మహిళలకు దక్కాల్సిన ఈ గౌరవాన్ని ఆలస్యం చేసినందుకు, ఇప్పుడు దీనిని ఆమోదించడం ద్వారా ఆ తప్పులను సరిదిద్దుకునే అవకాశం లభించిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం మదర్ ఆఫ్ డెమోక్రసీ అని ప్రధాని అభివర్ణించారు. కాలక్రమేణా అవసరాలకు అనుగుణంగా చట్టాలను మెరుగుపరచుకోవడమే ప్రజాస్వామ్య సౌందర్యమని ఆయన చెప్పారు. వేల ఏళ్ల మన ప్రజాస్వామ్య ప్రయాణంలో, సగం జనాభాకు నిర్ణయాధికారంలో భాగస్వామ్యం కల్పించడం ద్వారా ఈ ప్రయాణానికి కొత్త కోణాన్ని అద్దే పవిత్ర అవకాశం ఈ సభకు లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపైనా మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నామన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ ఒకటేనని ఉత్తరాది, దక్షిణాది తేడాలు లేవన్నారు. నియోజకవర్గాల పునర్విభజన అనగానే కొంత మంది విభజన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం అనే తేడాలు లేవని అందరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నామన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు క్రెడిట్ తమకు అవసరం లేదని విపక్షాలకే ఇస్తామన్నారు. వారికి ప్రచారం చేయిస్తానన్నారు. పేపర్లలో ప్రకటన ఇస్తానని హామీ ఇస్తానన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చలో ప్రధాని నరేంద్ర మోదీ అఖిలేష్ యాదవ్ ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. అఖిలేష్ యాదవ్ నాకు మిత్రుడు, అందుకే ఆయన అప్పుడప్పుడు నాకు మద్దతు ఇస్తుంటారు. నేను సమాజంలోని అత్యంత వెనుకబడిన వర్గం నుండి వచ్చిన మాట నిజమే, కానీ అందరినీ కలుపుకుని వెళ్లడమే నా బాధ్యత. రాజ్యాంగం నాకు ఈ మార్గాన్ని చూపింది, నా దృష్టిలో రాజ్యాంగమే అత్యున్నతమైనదిని మోదీ వ్యాఖ్యానించారు.

# దక్షిణాది రాష్ట్రాల్లో 50 శాతం సీట్ల పెంపు

ఉంటుందన్న విమర్శలను అమిత్ షా తిప్పికొడుతూ, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలను ఏకకాలంలో సమానంగా 50 శాతం మేర పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని తెలిపారు. ఈ ఫార్ములా ప్రకారం, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 25 ఎంపీ స్థానాలు 38కి పెరుగుతాయి. అంటే ఏపీకి అదనంగా 13 స్థానాలు లభిస్తాయి. అదేవిధంగా తెలంగాణలో ఉన్న 17 స్థానాలు 26కు పెరగనున్నాయి. తద్వారా ఢిల్లీ పీఠంపై తెలుగు రాష్ట్రాల ప్రభావం, వాటా మునుపటి కంటే మరింత పెరగనుంది. తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోనూ ఇదే నిష్పత్తిలో స్థానాల పెంపు ఉండనుంది. తమిళనాడులో ప్రస్తుతమున్న 39 సీట్లు 59కి, కర్ణాటకలో 28 నుండి 42కి, కేరళలో 20 నుండి 30కి పెరగనున్నాయి. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయన్న వాదనను అమిత్ షా తోసిపుచ్చారు. జనాభా తగ్గించినందుకు శిక్ష కాదు, అభివృద్ధిని ప్రోత్సహించినందుకు గౌరవం దక్కాలి అనే ఉద్దేశంతోనే ఈ సమాన పెంపుదల సూత్రాన్ని కేంద్రం తెరపైకి తెచ్చింది. ఈ పెంపుదల ప్రక్రియ వల్ల లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతమున్న 543 నుంచి 816 లేదా అంతకంటే ఎక్కువకు చేరనుంది. దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరిగినప్పటికీ, దక్షిణాది రాష్ట్రాల ప్రస్తుత వాటా నిష్పత్తిలో ఎటువంటి మార్పు ఉండదు. లోక్‌సభలో దక్షిణాది బలం తగ్గకుండా చూస్తూనే, పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పార్లమెంటును మరింత బలోపేతం చేయడం ఈ వ్యూహంలోని ప్రధానాంశం. అంతేకాకుండా, ఈ పెరగనున్న స్థానాల్లో మహిళల పాత్ర అత్యంత కీలకంగా మారనుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రకారం, పెరిగిన సీట్లలో సుమారు 270కి పైగా స్థానాలు మహిళలకే దక్కనున్నాయి. ఇది భారత ప్రజాస్వామ్య చరిత్రలో మహిళా సాధికారతకు పరాకాష్ట అని అమిత్ షా పేర్కొన్నారు. నియోజకవర్గాల హద్దులు మారినా, రాష్ట్రాల రాజకీయ అస్తిత్వం, ప్రాధాన్యత ఏమాత్రం చెక్కుచెదరదని ఆయన భరోసా ఇచ్చారు. అమిత్ షా ప్రకటించిన ఈ కొత్త ఫార్ములా దేశ రాజకీయాల్లో నూతన చర్చకు తెరలేపింది. ఇది కేవలం సీట్ల పెంపు మాత్రమే కాదు, జాతీయ రాజకీయాల్లో దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యాన్ని భద్రపరిచే ఒక రక్షణ కవచమని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి ఈ సమతుల్య ప్రాతినిధ్యం వెన్నెముకగా నిలుస్తుందని కేంద్ర హోంమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ కులగణన తుది రిపోర్ట్

### రాష్ట్ర జనాభాలో బీసీలు 56.36 శాతం

ఇకపోతే ఈ సర్వే ద్వారా వెల్లడైన సామాజిక వర్గాల బలాబలాలను పరిశీలించగా రాష్ట్రంలో అత్యధిక శాతం మంది బీసీ జనాభా ఉన్నట్లు స్పష్టమౌతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం జనాభాలో బీసీలు 56.36 శాతంగా ఉండగా, ఎస్సీలు 17.42 శాతం, ఓసీ వర్గాలు 15.79,ఎస్టీలు 10.43 శాతంగా నమోదయ్యాయి.అయితే ఈ సర్వేలో 4 శాతం మంది ప్రజలు తమకు ఎలాంటి కులం లేదు అని పేర్కొనడం విశేషం. ఈ గణాంకాలు భవిష్యత్తులో రాష్ట్రంలో రిజర్వేషన్ల ఖరారుకు మరియు సంక్షేమ పథకాల రూపకల్పనకు దిక్సూచిగా మారే అవకాశం లేకపోలేదు.

### కులాల వారీగా నివేదిక ఇదే

కులాల వారీగా జనగణన వివరాలను పరిశీలిస్తే అత్యధికంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారు. మాదిగ సామాజిక వర్గం 36.58 లక్షల మందితో (10.3%) రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. ఆ తర్వాత షేక్ ముస్లింలు 27.96 లక్షలతో (7.9%), ముదిరాజ్ వర్గం 26.39 లక్షలతో (7.4%) రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.

- మాదిగ సామాజిక వర్గం 36.58(10.3శాతం) లక్షల మంది
- షేక్ ముస్లింలు 27.96(7.9శాతం) లక్షల మంది
- ముదిరాజ్ వర్గం 26.39(7.4శాతం) లక్షల మంది
- లంబాడ/బంజారా (6.8%)
- యాదవ (5.7%)
- రెడ్డి (4.8%)
- గౌడ్ (4.6%)
- మాల (4.1%)
- మున్నూరుకాపు (3.9%)

ఈ సమగ్ర సర్వే వివరాలన్నింటినీ సామాన్య ప్రజల అందుబాటు కోసం అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది ప్రభుత్వం.

# తేజస్వీసూర్యపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ఫైర్

సూర్య.. ఆంధ్రప్రదేశ్ విభజనను బ్రిటిష్ వారు దేశాన్ని విడగొట్టిన తీరుతో పోల్చారు. కాంగ్రెస్ పార్టీ అత్యంత అశాస్త్రీయంగా, ఘోరంగా రాష్ట్రాన్ని చీల్చిందని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను తక్కువ చేసేలా ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు ఉన్నాయని తెలంగాణ నేతలు మండిపడుతున్నారు. భారత్ పాక్‌లను విడగొట్టినట్లుగా తెలంగాణ విభజన చేసినట్లుగా చెప్పడాన్ని ఖండిస్తున్నారు.

### హరీష్ రావు ఘాటు స్పందన

బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ఏర్పాటును అవమానించడం బీజేపీకి అలవాటుగా మారింది. గతంలో ప్రధాని మోదీ పార్లమెంటులో తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని అంటే, ఇప్పుడు ఈ ఎంపీ అంతకంటే ఘోరంగా మాట్లాడుతున్నారు అని విమర్శించారు.

వందలాది మంది బలిదానాలతో, దశాబ్దాల పోరాటంతో సిద్ధించిన తెలంగాణను బ్రిటిష్ విభజనతో పోల్చడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని, వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### పొన్నం ప్రభాకర్ కౌంటర్

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా తేజస్వీ సూర్యపై నిప్పులు చెరిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చింది. పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర ఏర్పాటు జరిగింది.

దీనిని అశాస్త్రీయం అనడం రాజ్యాంగాన్ని అవమానించడమే అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన మోడల్‌ను విమర్శించే ముందు, దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి కడుతున్న పన్నుల వాటాపై తేజస్వీ సూర్య అవగాహన పెంచుకోవాలని హితవు పలికారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

# తేజస్వీ మాటల్లో అంతరార్థం వేరే ఉంది

తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై అర్థం పర్థం లేకుండా బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఎదురుదాడికి దిగారు.కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు బీఆర్ఎస్ నేతలు తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలపై ప్రవర్తిస్తున్నారని రామచందర్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎంపీ తేజస్వీ మాట్లాడిన మాటల్లో ఉన్న అంతరార్థం వేరని బీఆర్ఎస్ నేతలు వాటిపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. తేజస్వీ సూర్య మాటలను భూతద్దంలో పెట్టి చూడొద్దని రామచందర్ రావు హితవు పలికారు. తెలంగాణను పాకిస్తాన్‌తో తేజస్వీ సూర్య పోల్చలేదని స్పష్టం చేశారు.ఇక తెలంగాణ ఏర్పాటుకు సంబంధించి జరిగిన పోరాటం సందర్భంగా ఏర్పాటు చేసిన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)లో బీజేపీ కూడా భాగంగా ఉందని రామచందర్ రావు గుర్తు చేశారు. బీజేపీ లేకపోయి ఉంటే తెలంగాణ వచ్చేదా అని నిలదీశారు. తెలంగాణ ఏర్పాటుకు సంబంధించి లోక్‌సభలో జరిగిన చర్చ సమయంలో బీఆర్ఎస్ ఇద్దరు సభ్యులు లేరని పేర్కొన్నారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ పార్టీ యూటర్న్ తీసుకుందని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గడంతో చాలా మంది తెలంగాణ కోసం పోరాటం చేసిన వారు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. వారి ఆత్మహత్యలకు కాంగ్రెస్ పార్టీ కారణం కాదా అని ప్రశ్నించారు. వాజ్‌పేయి చాలా సాఫీగా ఒక్క రక్తం చుక్క కూడా పడకుండా 2001లో 3 రాష్ట్రాలను ఇచ్చారని రామచందర్ రావు గుర్తు చేశారు.

# ఏపీలో ఇంటింటి గణన ప్రారంభం

అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో గురువారం ప్రారంభమైన స్వీయ జనగణన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. హౌస్ లిస్టింగ్-హౌస్ సెన్సెస్ ప్రక్రియలో భాగంగా, తొలి వ్యక్తిగా తన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములై, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. అమరావతిలోని తన నివాసంలో వెబ్ సైట్ ద్వారా చంద్రబాబు వ్యక్తిగత వివరాలను నమోదు చేశారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను ఏపీ జనగణన డైరెక్టర్ జె. నివాస్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రజలు స్వయంగా ఆన్‌లైన్‌లో తమ ఇళ్ల వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని, మే 1 నుంచి 30 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వచ్చి భౌతికంగా వివరాలు సేకరిస్తారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలోని పౌరులందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు సమానంగా అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనికోసం కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం అవసరమని, ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో జనగణన జరగడం ఇదే తొలిసారి అని, ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని అభిప్రాయపడ్డారు. జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో భాగంగా ప్రస్తుతం ఇళ్ల గణన ప్రారంభమైందని, వచ్చే ఏడాది రెండో దశలో జనాభా లెక్కల సేకరణ చేపడతారని సీఎం వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ నమోదు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ సరైన వివరాలు నమోదు చేసి ఈ బృహత్కార్యాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# గృహిణులకు రూ.2,500, నిరుద్యోగులకు రూ.4,000

సామాజికంగా పునర్నిర్మించేందుకు రంగాలవారీగా సంస్కరణలు చేపడతామని ప్రకటించారు. సంప్రదాయ సంక్షేమ పథకాలతో పాటు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను పాలనలో ప్రవేశపెట్టడం ద్వారా వినూత్న మార్పునకు శ్రీకారం చుడతామని విజయ్ స్పష్టం చేశారు.ప్రజాకర్షక పథకాలకు మేనిఫెస్టోలో పెద్దపీట వేశారు. గృహిణులకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు రూ.4,000, డిప్లొమా హోల్డర్లకు ?2,500 భృతి అందిస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఐదు లక్షల మందికి రూ.18,000 చొప్పున ఉపాధి ఆధారిత మద్దతు పథకాన్ని ప్రకటించారు. దీంతో పాటు, ఇంటర్న్‌షిప్ చేసే యువతకు రూ.5,000 నుంచి రూ.8,000 వరకు స్టైఫండ్ ఇస్తామని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు అందించే పింఛనును నెలకు రూ.3,000కు పెంచుతామని, దాదాపు 15 లక్షల మందికి ఈ ప్రయోజనం చేకూరుస్తామని పేర్కొన్నారు.మహిళా సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, రూ.5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు, పేద యువతుల వివాహానికి ఒక సవర బంగారం, పట్టు చీరతో కూడిన ఆర్థిక సహాయం అందిస్తామని వాగ్దానం చేశారు. ప్రభుత్వ భూముల్లో అర్హులైన వారికి ఉచితంగా ఇంటి పట్టాలు ఇస్తామన్నారు. ఆరోగ్య రంగంలో ఉచిత వైద్య పరీక్షలు, తక్కువ ధరలకే మందులు, క్యాన్సర్ బాధితుల కోసం ప్రత్యేక బీమా సౌకర్యం కల్పిస్తామని టీవీకే హామీ ఇచ్చింది. ప్రాథమిక సేవలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు, ఏడాదికి ఆరు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తామని ప్రకటించారు.రైతులకు అండగా నిలుస్తూ, ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతుల రుణాల్లో 50 శాతం మాఫీ చేస్తామని, సౌరశక్తి ప్రాజెక్టులను ప్రోత్సహిస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. మత్స్యకారులకు కనీస మద్దతు ధర, చేపల వేట లేని సమయంలో రూ.27,000 ఆర్థిక సహాయం, రూ.25 లక్షల బీమా కవరేజీ కల్పిస్తామన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి అంగన్‌వాడీ సిబ్బందికి రూ.18,000, పారిశుద్ధ్య కార్మికులకు రూ.10,000 వేతనం, దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు రూ.15 లక్షల ప్రయోజనం కల్పిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇస్తూ, "డ్రగ్-ఫ్రీ తమిళనాడు" కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని విజయ్ ప్రకటించారు. ఆర్థికంగా, 2036 నాటికి తమిళనాడును 1.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం రూ.15,000 కోట్లతో భద్రతా నిధిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ మేనిఫెస్టో ద్వారా సంక్షేమ పథకాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధిని జోడించి ఏప్రిల్ 23న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు టీవీకే సిద్ధమవుతోంది.

# ఇరాన్‌కు మరోసారి అమెరికా వార్నింగ్

జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయనతో పాటు జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్, ఎయిర్ ఫోర్స్ జనరల్ డాన్ కెయిన్, యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) కమాండర్ అడ్మిరల్ బ్రాడ్లీ కూపర్ కూడా పాల్గొన్నారు.'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'గా పిలుస్తున్న సైనిక చర్య తర్వాత ఇరు దేశాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే అమెరికా ఈ హెచ్చరికలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరాన్ ఓడరేవులు, తీరప్రాంతంపై దిగ్బంధనం ఇప్పటికే అమల్లో ఉందని, దీన్ని నిరవధికంగా కొనసాగించగలమని హెగ్సెత్ తెలిపారు. "మీ ఇంధనం కదలడం లేదు, ఇకపై కదలదు కూడా. ఇది మర్యాదపూర్వకంగా జరిగే విధానం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఏ దేశానికి చెందిన నౌక అయినా ఇరాన్ ఓడరేవుల నుంచి రాకపోకలు సాగించకుండా ఈ దిగ్బంధనం వర్తిస్తుందని, ఇప్పటికే 13 నౌకలను వెనక్కి పంపినట్లు అధికారులు వెల్లడించారు. దౌత్యపరమైన పరిష్కారాన్నే తాము కోరుకుంటున్నామని, కానీ చర్చలు విఫలమైతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెగ్సెత్ హెచ్చరించారు. "మేం మంచి మార్గాన్నే ఇష్టపడతాం కానీ మీరు చెడు మార్గాన్ని ఎంచుకుంటే, మీ ఇంధన పరిశ్రమతో పాటు కీలకమైన మౌలిక సదుపాయాలే మా లక్ష్యం. మా అధ్యక్షుడి ఆదేశాలతో, ఒక్క బటన్ నొక్కితే చాలు మేము దాడికి సిద్ధం" అని ఆయన స్పష్టం చేశారు. కాల్పుల విరమణ అమల్లో ఉన్నప్పటికీ, తమ సైన్యం పూర్తి సంసిద్ధతతో ఉందని, క్షణాల్లో భారీ సైనిక చర్యలను పునఃప్రారంభించగలమని జనరల్ కెయిన్ అన్నారు.ఈ విరామ సమయాన్ని ఆయుధాలు సమకూర్చుకోవడానికి, వ్యూహాలను సర్దుబాటు చేసుకోవడానికి వినియోగించుకుంటున్నామని అడ్మిరల్ కూపర్ తెలిపారు. బహ్రెయిన్, సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ వంటి ప్రాంతీయ భాగస్వాములు తమకు 'అసాధారణ సహచరులు'గా అండగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇటీవలి ఆపరేషన్లలో ఇరాన్ కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వారి కమ్యూనికేషన్ వ్యవస్థ మునుపెన్నడూ లేనంత బలహీనంగా మారిందని హెగ్సెత్ పేర్కొన్నారు.మరోవైపు, గల్ఫ్ దేశాల నుంచి ఇంధన సరఫరాలపై ఆధారపడిన భారత్, ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు పెరగడం ఆందోళన కలిగించే అంశం. ఈ సంక్లిష్టమైన జలాల్లో దిగ్బంధనాన్ని అమలు చేయడం "సూపర్‌మార్కెట్ పార్కింగ్ లాట్‌లో స్పోర్ట్స్ కార్ నడపడం లాంటిది" అని జనరల్ కెయిన్ వ్యాఖ్యానించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

# 'సన్' చలన అలర్ట్

అలర్ట్ జారీ చేసింది.

### పాత రికార్డులను తిరగరాస్తున్న ఉష్ణోగ్రతలు

సాధారణం కంటే 1.5 నుంచి 4.5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరగడమే ఈ హెచ్చరికకు ప్రధాన కారణం. కేవలం పగలు మాత్రమే కాదు, రాత్రి సమయాల్లో కూడా ఉష్ణోగ్రతలు తగ్గకపోవచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల వంటి జిల్లాలు ఈ జాబితాలో ఉన్నాయి.

### అల్లాడిపోతున్న ప్రజలు

ఈ ఎండలు తీవ్ర ఎంతలా ఉంటుందంటే ఇప్పటికే పలు జిల్లాల్లో వడ దెబ్బకు ఒకరిద్దరు చనిపోయారు. మరికొందరు అపస్మారక స్థితికి వెళ్లాడు. అందుకే ఈ విషయాన్ని ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుంది.

### ముందస్తు చర్యలకు కలెక్టర్లను ఆదేశించిన మంత్రి

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం, విపత్తు నిర్వహణ శాఖ రంగంలోకి దిగాయి. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దానకిశోర్ అన్ని జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మాల్స్, బస్టాండ్, ప్రార్థనా స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటుకు ఆదేశించారు. మంచినీటితోపాటు మజ్జిగ అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో వడదెబ్బ బాధితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నోడల్ అధికారులను నియమించి, రోజువారీ పరిస్థితులపై నివేదికలు పంపాలని ప్రభుత్వం కోరింది.

### అసలు బయటకు రాకపోవడమే మంచిదని అధికారులు సూచన

మధ్యాహ్నం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. దాహం వేయకపోయినా తరచుగా నీరు తాగాలని, ఓఆర్ఎస్, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు తీసుకోవాలని చెబుతున్నారు. లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి. బయటకు వెళ్లాల్సి వస్తే తలకు టోపీ లేదా గొడుగు వాడాలి. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, బయట పని చేసే కార్మికులు మరింత అప్రమత్తంగా ఉండాలి.

### 19 తర్వాత వానలు

నిప్పులు కురిసే ఎండల నుంచి త్వలోనే ఊరట లభించనుంది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం ఏప్రిల్ 19 నుంచి 22వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. క్యుమిలో నింబస్ మేఘాలు ఏర్పడటం వల్ల ఈదురుగాలులతో కూడిన వడగళ్లు వానలు పడొచ్చు.

# ఆదాయార్జన శాఖలు రెవెన్యూ లక్ష్యాలను చేరుకోవాలి

పెంచలేదని.. అలాగే గత పాలకుల నిర్ణయాల కారణంగా తలెత్తిన రూ.4600 కోట్ల విద్యుత్ భారాన్ని కూడా కూటమి ప్రభుత్వమే భరిస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

### కేంద్రం సహకారంతో అభివృద్ధి పరుగులు

ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ఆదాయార్జన శాఖలు రెవెన్యూ లక్ష్యాలను చేరుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. అమరావతి, పోలవరం సహా రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు పూర్తి అయితే సంపద సృష్టికి అవకాశాలు ఏర్పడతాయని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాధాన్యతా ప్రాజెక్టులకు ఎలాంటి నిధుల కొరతా లేదని కేంద్ర సహకారంతో వాటిని పూర్తి చేసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పూర్వోదయ, సాస్కి లాంటి వివిధ కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి ప్రాజెక్టులు వేగవంతం కావాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సంక్షేమ క్యాలెండర్ కు అనుగుణంగానే పథకాలను అమలు చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

### ఆదాయాలు పెరిగేలా చర్యలు చేపట్టాలి

ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నిధులపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను గత పాలకులు నిర్దయగా మూసివేశారని ఎన్ని ఇబ్బందులు ఉన్నా అన్నార్తుల కడుపు నింపేలా రాష్ట్రవ్యాప్తంగా 269 క్యాంటీన్లలో భోజనం పెడుతున్నామని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలలో సామర్థ్యంతో పాటు సులభతరమైన విధానాల ద్వారా పెట్టుబడులు, ఆదాయాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# తెలంగాణను పాకిస్తాన్‌లా విడదీశారు!

సూర్య వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఏర్పాటును ఆయన పాకిస్థాన్ విభజనతో పోల్చారు. ఏపీ విభజనను బ్రిటిషర్ల కంటే దారుణంగా చేసిందని ఆరోపించారు. విభజన సమయంలో తెలుగు ప్రజల భావోద్వేగాలు, ఆర్థిక వనరులను కాంగ్రెస్ పట్టించుకోలేదని దుయ్యబట్టారు. ఆ పాపం ఇప్పటికీ ఆ పార్టీని వెంటాడుతూనే ఉందని ఆయన విమర్శించారు. విభజన గాయాల నుంచి ఇప్పటికీ ఏపీ కోలుకోలేదని, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు జరిగిన అన్యాయానికి కాంగ్రెసే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా డీలిమిటేషన్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన హైబ్రిడ్ విధానాన్ని తేజస్వీ సూర్య తప్పుబట్టారు. ఆయనకు ఇలాంటి సలహా ఎవరు ఇచ్చారో తెలియడం లేదని, రేవంత్ వాదనలకు తెలంగాణ ప్రజలు కూడా నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాల ఆదాయం ఏటా మారుతుందని, నియోజకవర్గాల పునర్విభజనకు జీఎస్డీపీని ముడిపెట్టడం మూర్ఖత్వం అవుతుందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం ఒకరికి ఒక ఓటు ఉంటుందని, ఆదాయం ప్రకారం ఓట్లు ఇస్తే అంబానీకి లక్ష ఓట్లు ఇవ్వాలని అన్నారు. 'ధనవంతులకు ఎక్కువ ఓట్లు, పేదలకు సున్నా ఓట్లు' అనే తర్కం ప్రకారం 'ముఖేష్ అంబానీకి లక్ష ఓట్లు, మనలాంటి వారికి ఒక్క ఓటు మాత్రమే' వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.పేద, ధనిక, కుల, మత తారతమ్యాలు లేకుండా భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి ఒక్కరికి ఓటు అనే గొప్ప సూత్రాన్ని అందించిందని అన్నారు. దానిని మార్చాలని భావించడం అజ్ఞానమే అవుతుందని ఆయన విమర్శించారు. ఇదే సమయంలో ఆయన తమిళనాడులో అధికార డీఎంకేపై కూడా తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మహిళల అభ్యున్నతిపై డీఎంకే పార్టీవి మొసలి కన్నీళ్లు అని ఆరోపించారు.

బీజేపీ నాయకత్వంలోని మోదీ ప్రభుత్వం మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లను కల్పించే ప్రక్రియను 2029 ఎన్నికల నుంచి అమల్లోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి మూడు బిల్లులను లోక్‌సభలో గురువారం ప్రవేశపెట్టింది. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు, పునర్విభజన కోసం 131 రాజ్యాంగ సవరణ చేపట్టనుంది. దీని ప్రకారం ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను 50 శాతం అంటే 815కి పెంచనున్నారు. ఈ పెంపుతో మహిళలకు 272 సీట్లు లభిస్తాయని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ ప్రక్రియను 2011 జనాభా లెక్కల ప్రకారం చేపట్టడం పట్ల విపక్షాలు ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ప్రారంభమైన జనాభా లెక్కల పూర్తయిన తర్వాతే ముందుకెళ్లాలని అంటున్నారు.

# మహా ధర్నాకు తరలిరండి : జిల్లా ఇన్చార్జి శివంత్ రెడ్డి



మహబూబ్ నగర్ (ప్రశ్న న్యూస్)భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాతో చేసిన యూఎస్ ట్రెడిల్ చట్టాలను వ్యతిరేకిస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 18 శనివారం రోజున ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విడుదల చేసిన తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్ శివంత్ రెడ్డి.ఏప్రిల్ 18న జరిగే ఈ మహా ధర్నాకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి వరుణ్, మహబూబ్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు సల్మాన్, ఉపాధ్యక్షులు ముస్తాక్ అలీ, సుఫియాన్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

**ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో రాష్ట్రం 'అవకాశాల ఖని'**

**ఏటా వృద్ధి రేటు 30 శాతం, ఎగుమతుల్లో 103 శాతం నమోదు**

**'యూఎస్ నేషనల్ కాలేజ్ వార్' ప్రతినిధుల భేటీలో మంత్రి శ్రీధర్ బాబు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో గురువారం 'యూఎస్ నేషనల్ కాలేజ్ వార్' బృంద సభ్యులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు.

రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగం(ఏరోస్పేస్; డిఫెన్స్, స్పేస్)లో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, దస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్ సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇవీ కాకుండా ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ఫైనాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా ఐదుసార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును గెలుచుకుని 'గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్'లో తెలంగాణ ఒక శక్తిమంతమైన కేంద్రంగా మారిందన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు అవసరమైన ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ ఫ్రాంక్ ఒకటా(నేవీ), రెనో బామ్‌ఫోర్డ్(డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ జాన్ కయాంగ్యాంగ్(ఆర్మీ), రెబెక్కా కింగ్(డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ మైఖేల్ కూబ్(ఎయిర్ నేషనల్ గార్డ్), జోస్ సలాస్(డిఫెన్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఏజెన్సీ), టీజీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులో గజ్వేల్ కోర్టుకు హాజరైన బీజేపీ నాయకులు



గజ్వేల్( ప్రశ్న న్యూస్ ) గత టీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో నమోదైన అక్రమ కేసులో భాగంగా బీజేపీ నాయకులు నేడు గజ్వేల్ కోర్టుకు హాజరయ్యారు. 2022 సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గజ్వేల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు నిర్వహించిన నిరసనలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు బండారు మహేష్ మాట్లాడుతూ, గజ్వేల్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ నాయకులు నిరంతరం పోరాటం చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం పెట్టిన కేసుల కారణంగా బీజేపీ నాయకులు తరచూ కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రశ్నించే స్వరాలను అణచివేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏళ్ళ రాంరెడ్డి, కొందండం శ్రీనివాస్ రెడ్డి కోర్టు వద్దకు వచ్చి మద్దతు తెలిపారు.కోర్టుకు హాజరైన వారిలో పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, నత్తి శివకుమార్, పంజాల వెంకటేష్ గౌడ్, అరికెల కరుణాకర్, బైండ్ల నాంపల్లి తదితరులు ఉన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడీఈ

**రూ.10 లక్షల బిల్లు పాస్ చేసేందుకు రూ.30 వేల డిమాండ్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)విద్యుత్ లైన్ల మరమ్మతులకు సంబంధించిన బిల్లును మంజూరు చేసేందుకు లంచం ఆశించిన నల్గొండ జిల్లా దేవరకొండ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ) సిరికొండ సైదులు ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. కంబాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో అక్టోబర్ 2025లో వీచిన గాలివానకు దెబ్బతిన్న 33/11 కేవీ విద్యుత్ లైన్లను ఓ వ్యక్తి పునరుద్ధరించాడు. ఇందుకు సంబంధించిన రూ.10 లక్షల బిల్లును ప్రాసెస్ చేసి పై అధికారులకు పంపేందుకు సదరు ఏడీఈ రూ.30 వేలు డిమాండ్ చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, ఏప్రిల్ 16న తన కార్యాలయంలో లంచం డబ్బులు తీసుకుంటుండగా సైదులును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, అతని వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ధర్మాన్ని కాపాడితే దేవుడు మన వెంట ఉంటాడు:బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

- ఇంటి నుంచే ప్రారంభమయ్యే ధర్మం, సమాజానికి శాశ్వత దిక్సూచి
- సత్యం, దయ, క్షమ, జీవన మార్గదర్శకాలు
- నిత్య జీవితంలో ధర్మాచరణం ప్రతి ఒక్కరి కర్తవ్యం
- 84 లక్షల జీవరాశులలో గోవు పవిత్రమైనది
- ప్రతి బిడ్డ పుట్టిన రోజును తల్లి పుట్టినరోజుగా భావించాలి
- తల్లిని గౌరవించడం నేర్చుకోవాలి - అదే నిజమైన సంస్కారం
- శ్రీవేంకటేశ్వరుడు కరుణామయుడు - బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు





తిరుపతి (ప్రశ్న న్యూస్)నిత్య జీవితంలో సత్యం, దయ, క్షమ వంటి సద్గుణాలను ఆచరించడం ద్వారా మనిషి జీవితం సార్థకమవుతుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తెలిపారు.టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ధార్మికోపన్యాస కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా "నిత్య జీవితంలో ధర్మాచరణం" అనే అంశంపై ఉపన్యసించిన ఆయన, కాలానుగుణంగా ధర్మంలో మార్పులు వచ్చినా సత్యం ఎప్పటికీ నిలకడగా ఉంటుందని తెలిపారు. సత్యం, అహింస, దయ, క్షమ, సహనం వంటి గుణాలు ధర్మానికి మూలాధారాలని, ఇవే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని చెప్పారు.ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ భగవంతుని సాన్నిధ్యం తప్పక ఉంటుందని, శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని వివరించారు.ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో ధర్మాచరణకు పెద్దపీట వేయాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను గౌరవించడం, గురువులను స్మరించడం, పెద్దలను ఆదరించడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం మన బాధ్యత అని చెప్పారు. సనాతన ధర్మంలో తల్లికి అత్యున్నత స్థానం ఉందని, తల్లిని ప్రేమగా చూసుకోవడం, సేవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని వివరించారు.అలాగే గోసేవ సనాతన ధర్మానికి ప్రాణస్వరూపం అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ గోవులను సంరక్షించి సేవించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ధర్మాచరణలో ఓర్పు ముఖ్యమైన గుణమని, ఓర్పును మించిన ధర్మం లేదని చెప్పారు. శ్రీవేంకటేశ్వర స్వామివారు క్షమాగుణంతో భక్తులపై అపార కరుణ చూపుతున్నారని పేర్కొన్నారు.ధర్మబద్ధమైన జీవన విధానం ద్వారా వ్యక్తిగత శాంతి, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సత్యం, దయ, క్షమ వంటి విలువలను ఆచరిస్తూ జీవించడమే నిజమైన భగవద్భక్తి అని పిలుపునిచ్చారు.చాగంటి వారి ఉపన్యాసాన్ని వినేందుకు విచ్చేసిన భక్తులతో మహతి కళాక్షేత్రం కిక్కిరిసిపోయింది. ఆయన అందించిన ఆధ్యాత్మిక సందేశాలు శ్రోతలను ఆలోచనలో ముంచెత్తి, భక్తి భావాన్ని పెంపొందించాయి.సమాజంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. వేదాలు, ఉపనిషత్తులు, వేదాంగాల సారాంశాన్ని ప్రజలకు సులభంగా అందిస్తూ విలువలను పెంపొందించాలని చెప్పారు.టీటీడీ భక్తులకు నిరంతర సేవలు అందిస్తూ, ప్రతి రోజూ ఎందరో భక్తులకు అన్నప్రదాలు న్నట్లు తెలిపారు. "భక్తుల సేవే -- భగవంతుడి సేవ" అనే భావంతో పనిచేస్తున్న టీటీడీ ఇలాంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక ఉపశమనాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.అనంతరం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారిని టిటిడి అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో ( వైద్యం, విద్య) డా.ఎ.శరత్, సివిఎస్వో శ్రీ కేవీ మురళీకృష్ణ ఘనంగా సత్కరించింది స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జేఈవో (విద్య, ఆరోగ్యం) డా. ఎ. శరత్, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, సిపిఆర్ఓ డాక్టర్ టి. రవి, డిపిపి అదనపు కార్యదర్శి కళ్యాణి, డిప్యూటీ ఈవోలు గోవింద రాజన్, ఆనందరాజు, పలువురు అధికారులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలు అర్థరహితం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలిబి మాదాసు శ్రీనివాస్




గజ్వేల్ (ప్రశ్నన్యూస్) లోకసభలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలు అవమానకరమని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఖండించారు.తెలంగాణ రాష్ట్రం దశాబ్దాల పోరాటం, అనేక త్యాగాల ఫలితంగా రాజ్యాంగబద్ధంగా ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఈ చరిత్ర పట్ల గౌరవం లేకుండా బీజేపీ నాయకులు పదేపదే అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు.గతంలో కూడా ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ఏర్పాటుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అదే తరహాలో ఇప్పుడు తేజస్వి సూర్య వ్యాఖ్యలు చేయడం బీజేపీ వైఖరికి నిదర్శనమన్నారు.తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ రాజకీయ చతురత, ఆమరణ నిరాహార దీక్ష, విద్యార్థుల పోరాటాలు, అమరవీరుల త్యాగాల ఫలితంగా పార్లమెంట్ ఆమోదంతో ఏర్పడిందని స్పష్టం చేశారు.లోకసభలో ఈ వ్యాఖ్యలపై తెలంగాణకు చెందిన ఎంపీలు స్పందించకపోవడం విచారకరమని, ముఖ్యంగా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల తెలంగాణ అంశాలపై మాట్లాడేవారు లేరని అన్నారు.తేజస్వి సూర్య తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని తెలంగాణ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీజేపీ తెలంగాణ వ్యతిరేక పార్టీగా ప్రజల మనసుల్లో మిగిలిపోతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు రమేష్ గౌడ్, కొమురయ్య, మధుసూదన్ రెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ తోనే ఏదైనా సాధ్యం: బండి పద్మ

**రాజకీయా పార్టీలలో మహిళలు ముందుండాలి**

**నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం నెంబర్ వన్ స్థానంలో ఉంటుంది**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్)బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారని మరెన్నో సంస్కరణలను తీసుకువచ్చిన ఘనత బిజెపి పార్టీకే దక్కుతుందని మహిళా బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి మహిళలకు సమాన హక్కు కల్పించాలన్న దృఢ సంకల్పంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకొస్తున్న సంస్కరణలో ఎంతో మార్పు చెందుతుందని ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి పద్మ అన్నారు. మహిళా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడుతున్న సందర్భంగా బండి పద్మ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ ఎనిమిది వీరరాజా రెడ్డి విగ్రహం వద్ద పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ మహిళా నాయకురాలు సాదినేని గీత, స్రవంతి, సువర్ణ సిందే, లావణ్య, వీణ,బిజెపి సీనియర్ నాయకులు వెంకన్న గౌడ్, సోమశేఖర్ గౌడ్, జగన్ యాదవ్, ప్రవీణ్, ఎల్లాచారి, రంగా రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న ఉప్పల్ ప్రెస్ క్లబ్ (పి అండ్ ఈ)డైరీ ఆవిష్కరణ

**ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు..ఏసీపీ వెంకట్ రెడ్డికి ఆహ్వానం**

**వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో శ్రీరస్తు కన్వెన్షన్ లో వేడుక**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్)ఉప్పల్ ప్రెస్ క్లబ్ (పి అండ్ ఈ) 2026-27 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముహూర్తం ఖరారైంది.ఈ నెల 19వ తేదీన ఉప్పల్ భగాయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి మల్కాజ్గిరి ఉప్పల్ ఏసీపీ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఏసీపీకి సాదర ఆహ్వానంగురువారం ప్రెస్ క్లబ్ (పి అండ్ ఈ) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ఏసీపీ వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు డైరీ ఆవిష్కరణ కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా కోరారు.ఇందుకు ఏసీపీ సానుకూలంగా స్పందిస్తూ, సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకమని ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.పాత్రికేయుల సంక్షేమం, ఐక్యతను చాటిచెప్పే విధంగా ఈ డైరీని రూపొందించినట్లు క్లబ్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ తెలిపారు.19వ తేదీన జరిగే ఈ వేడుకకు నియోజకవర్గంలోని పాత్రికేయులు,ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# దళిత రత్న పురస్కారం అందుకున్న కొరపాక అంజి మాదిగ

**డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో గౌరవం**

**సామాజిక సేవలకు గుర్తింపుగా పురస్కారం అందించిన ఉత్సవాల కమిటీ**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్)డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి లో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత రత్న పురస్కారాల కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ కొరపాక అంజి మాదిగ దళిత రత్న పురస్కారం అందుకున్నారు.ఎన్నో సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ఉద్యమంలో కట్టుబడి పనిచేస్తూ, సామాజిక సేవలో ముందుండి సేవలందిస్తున్నందుకు ఈ పురస్కారం లభించినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు కృషి చేయడంతో పాటు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తన ప్రయాణాన్ని గుర్తించి, మహనీయుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా అన్ని విధాల సహకరిస్తూ దళిత బహుజన పేద వర్గాల కుటుంబాలకు అండగా నిలిచినందుకు ఈ గౌరవం దక్కడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దళిత రత్న పురస్కారాన్ని అందజేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్.వై. అశోక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పురస్కారం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింతగా కృషి చేస్తానని కొరపాక అంజి మాదిగ పేర్కొన్నారు.

# యువనేత కష్టంతోనే జాతీయ పార్టీలకు ధీటుగా టీడీపీ చారిత్రాత్మక విజయం:

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

**క్లిష్ట పరిస్థితుల్లోని పార్టీని గట్టెక్కించిన నారా లోకేష్**

**జగన్ అడ్డంకుల్ని అధిగమించి పాదయాత్రతో ప్రభంజనం**



అమరావతి(ప్రశ్న న్యూస్) క్లిష్ట పరిస్థితుల్లో కుదేలైన పార్టీకి పునర్జీవం పోసి.. నిజమైన నాయకుడిగా నారా లోకేష్ ఎదిగారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

మంత్రి నారా లోకేశ్ ను టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించడంపై మంత్రి గొట్టిపాటి హర్షం వ్యక్తం చేశారు. అమరావతిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి గురువారం నాడు మంత్రి గొట్టిపాటి ఓ వీడియో విడుదల చేశారు. పార్టీ అత్యంత క్లిష్ట దశలో ఉన్న సమయంలో లోకేష్ చేపట్టిన పాదయాత్ర పార్టీకి కొత్త ఊపిరి పోసిందన్నారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక అడ్డంకులు సృష్టించినప్పటికీ, రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా వెనకడుగు వేయకుండా లోకేష్ ముందుకు సాగారని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజల్లోనే కాకుండా పార్టీ శ్రేణుల్లోనూ ధైర్యం నింపారని చెప్పారు. అనంతర ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఉన్న కఠిన పరిస్థితుల్లో కూడా లోకేష్ నాయకత్వంలో ఒంగోలులో నిర్వహించిన మహానాడు కార్యక్రమం పార్టీ కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని నింపిందని గుర్తు చేశారు. మంత్రి నారా లోకేశ్ కృషి, చొరవ వల్లే గత ఎన్నికల్లో టీడీపీ జాతీయ పార్టీలకు ధీటుగా చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని మంత్రి రవికుమార్ స్పష్టం చేశారు.

### కోటికి పైగా సభ్యులకు ఇన్సూరెన్స్ తో కొండంత అండ.

జాతీయ పార్టీలకు ధీటుగా తెలుగుదేశం పార్టీని అభివృద్ధి చేసిన నాయకుడిగా నారా లోకేశ్ ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభివర్ణించారు. పార్టీ కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతో పాటు అనేక కీలక సంస్కరణలకు లోకేశ్ శ్రీకారం చుట్టారని తెలిపారు. కోటికి పైగా సభ్యత్వాలను నమోదు చేయడమే కాకుండా, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అనుకోని పరిస్థితుల్లో మృతిచెందితే తక్షణమే రూ.5 లక్షల ప్రమాద బీమా అందేలా చర్యలు తీసుకున్నారని వివరించారు. పార్టీ జాతీయ కార్యాలయంలో ముఖ్యమంత్రితో సహా ప్రతిరోజూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమం కార్యకర్తలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. అలాగే నియోజకవర్గ స్థాయిలో స్థానిక నేతలు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్ మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వ్యవస్థను బలోపేతం చేయడం యువనేత ముందుచూపుకు నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే వారు మండల స్థాయిలో ఉన్నా వారిని గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయి కమిటీల్లో కీలక పదవులు కల్పించడం లోకేష్ సారథ్యంలోనే సాధ్యమవుతోందని మంత్రి రవికుమార్ స్పష్టం చేశారు.

### అభివృద్ధితో పాటు సంక్షేమం తోడుగా

ఒక వైపు అమరావతి రాజధానితో పాటు ఉత్తరాంధ్ర వంటి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తూనే పేదలకు పెన్షన్లు, నిరుద్యోగులకు డిఎస్సీ ద్వారా 16,000పైగా టీచర్ పోస్టుల భర్తీ వంటి వాటిలో విద్యా శాఖ మంత్రి లోకేష్ కీలక భూమిక పోషించారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. విద్యార్థులకు తల్లికి వందనంతో పాటు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలను తీసుకు రావడంలో ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. విద్యా వ్యవస్థలో రాజకీయాలకు తావు ఉండకూడదని ఎటువంటి గుర్తులూ లేకుండా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫారంలు పంపిణీ చేసిన ఘనత కూడా మంత్రి లోకేశ్ కే దక్కుతుందన్నారు. చిన్న చిన్న పనులకు కూడా పెద్ద ప్రాపగండాలు చేసుకునే నేటి కాలంలో, లోకేష్ చేసే ఎన్నో మంచి పనులు కేవలం లబ్ధిదారులకు మాత్రమే తెలుసని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ప్రభుత్వం, పార్టీని సమన్వయం చేసుకుంటూ పాలనలో తనదైన ముద్ర వేస్తున్న యువనేత లోకేష్ తో పాటు నూతన కమిటీల్లో పదవులు పొందిన అందరికీ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



శ్రీశైలం (ప్రశ్న న్యూస్) లోకకల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చోని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య క్షమాపణలు చెప్పాలి

**- తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోల్చడంపై ఆగ్రహం**

**- తెలంగాణ ఎంపీలు మౌనంగా ఉండటమేమిటని ప్రశ్న**

**- ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని మండిపాటు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై ఏమాత్రం గౌరవంలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదేపదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదలు ఈరోజు ఎంపీ తేజస్వీ సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటుపై విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు.తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడలేదని అన్నారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాదిమంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు.

తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని దుయ్యబట్టారు. కనీసం తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కూడా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణమని అన్నారు. తమ కళ్ల ముందే తెలంగాణను అవమానిస్తున్నా అడ్డుకోలేకపోయిన వీరు, ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్న ఈ ఎంపీల వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు.తెలంగాణను కించపరిచిన తేజస్వీ సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలకు బీజేపీ పార్టీ కూడా తెలంగాణ ప్రజలకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే తేజస్వీ సూర్య వ్యాఖ్యలే బీజేపీ అధికారిక విధానంగా భావించాల్సి వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు.

# మైపీ వెంచర్‌లో తొలగించని అక్రమ ప్రహరీ నిర్మాణాలు

**- నోటీసులు కాగితాలకే పరిమితం**

**- కమిషనర్ ఆదేశించినా ఆగని ప్రహరీ నిర్మాణం**

**- టీపీవో మౌనం.. అక్రమార్కులకు వరమా.?**

**- వ్యవస్థ తీరుపై స్థానికుల నిరసన**


**- హెచ్ఎండీఏ కళ్లుగప్పి 'గ్రీన్ జోన్' మాయాజాలం**


**- డ్రాఫ్ట్ ప్లాన్‌లో ఒకలా.. క్షేత్రస్థాయిలో మరోలా !**

**- నోటీసుల గడువు ముగిసినా కదలని యంత్రాంగం**

**- అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికుల డిమాండ్**




మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని నూతన్‌కల్ గ్రామంలో వెలుగుచూసిన అక్రమ నిర్మాణాల వ్యవహారం ఇప్పుడు స్థానికంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, సామాన్యుల హక్కులను కాలరాస్తూ సాగుతున్న 'రియల్' దందా వెనుక అసలు సూత్రధారులు ఎవరనే చర్చ మొదలైంది.

### నోటీసులు జారీ.. నిర్మాణం పూర్తి..

సాధారణంగా పురపాలక అధికారులు నోటీసులు ఇస్తే ఏ సామాన్యుడైనా భయపడతాడు. కానీ నూతన్‌కల్ గ్రామంలోని సర్వే నెంబర్లు 555, 556, 566, 567, 573 పరిధిలో ఏర్పాటు చేసిన వెంచర్ నిర్వాహకులకు మాత్రం ప్రభుత్వ నోటీసులంటే లెక్కలేనట్టు కనిపిస్తోంది. ఎల్లంపేట పురపాలక కమిషనర్ స్వయంగా జూలై 9, 2025న మొదటిసారి, జూలై 30, 2025న రెండవసారి నోటీసులు జారీ చేసినప్పటికీ, అక్కడ అక్రమ ప్రహరీ గోడల నిర్మాణం ఆగకపోగా.. మరింత వేగంగా పూర్తవడం గమనార్హం. నోటీసుల కాలపరిమితి ముగిసినా, అధికారులు చర్యలకు దిగకపోవడం వెనుక ఉన్న 'అదృశ్య శక్తి' ఏమిటన్నది ఇప్పుడు మిస్టరీగా మారింది.

### టీపీవో మౌనం.. వ్యవస్థపై అనుమానం :

అక్రమ నిర్మాణాలను పర్యవేక్షించి, వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పై ఉంటుంది. అయితే, ఈ వ్యవహారంలో టీపీవో అనుసరిస్తున్న తీరుపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కమిషనర్ నోటీసులు ఇచ్చినా, క్షేత్రస్థాయిలో కూల్చివేతలు చేపట్టకపోవడం వెనుక కారణాలేంటి ? ఇది కేవలం విధి నిర్వహణలో నిర్లక్ష్యమా లేక రియల్ మాఫియా ఒత్తిడికి తలొగ్గడమా ? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

### హెచ్ఎండిఏను తప్పుదోవ పట్టించారా.?

ఈ వెంచర్ నిర్వాహకులు ఉన్నతాధికారులను సైతం మభ్యపెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. హెచ్ఎండీఏకు సమర్పించిన డ్రాఫ్ట్ ప్లాన్‌లో గ్రీన్ జోన్లుగా చూపించిన స్థలాల్లో, వాస్తవానికి కాంక్రీట్ నిర్మాణాలు వెలుస్తున్నట్లు తెలుస్తోంది. తనిఖీల సమయంలో అధికారులకు ఒకలా, పనులు చేసేటప్పుడు మరోలా వ్యవహరిస్తూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారన్నది బహిరంగ రహస్యంగా మారింది.

### తేల్చాల్సింది ఎవరు.?

ప్రభుత్వ భూములను, రైతుల దారులను కాపాడాల్సిన బాధ్యత కలెక్టర్ మరియు ఉన్నతాధికారులపై ఉంది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి, ఎల్లంపేట పురపాలక పరిధిలో జరుగుతున్న ఈ అక్రమ వెంచర్ దందాపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నోటీసులను బేఖాతరు చేసిన ప్రహరీ గోడలను కూల్చివేసి, వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.


# మెసేజ్ వస్తోంది.. సిలిండర్ రాదు

**- మేడ్చల్ భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యంపై వినియోగదారుల ఆగ్రహం**

**- నెల రోజులుగా నిరీక్షణ.. కరువైన సమాధానం**


**- డెలివరీ కాకుండానే మెసేజ్‌లు.. అసలేం జరుగుతోంది.?**

**- బ్లాక్ మార్కెట్ ఆరోపణలు - ఉన్నతాధికారులు స్పందించాలి**




మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) సామాన్యుడి వంట గదిలో మంటలు పుడుతున్నాయి. సిలిండర్ బుక్ చేస్తే నెల రోజులు గడిచినా ఇంటికి రావడం లేదు. తీరా ఏజెన్సీకి వెళ్లి అడిగితే నిర్లక్ష్యపు సమాధానాలు.. పైగా చేతికి అందకుండానే డెలివరీ అయినట్లు ఫోన్‌కు మెసేజ్‌లు. మేడ్చల్ చెక్ పోస్ట్ పారిశ్రామికవాడలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ తీరుపై వినియోగదారులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

### నెల రోజులుగా నిరీక్షణ.. కరువైన సమాధానం..



గత 20 నుంచి 30 రోజులుగా గ్యాస్ కోసం ఏజెన్సీ చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం పెద్ద సంఖ్యలో వినియోగదారులు ఏజెన్సీ కార్యాలయానికి చేరుకోగా, కనీసం సమాధానం చెప్పే నాథుడే కరువయ్యాడు. "స్టాక్ లేదు" అని ఒకే మాటతో సిబ్బంది చేతులు దులుపుకుంటున్నారని, ప్రశ్నిస్తే ఎదురు దాడికి దిగుతున్నారని ప్రజలు వాపోతున్నారు.

### డెలివరీ కాకుండానే మెసేజ్‌లు.. అసలేం జరుగుతోంది.?

ఈ ఏజెన్సీ వ్యవహారంలో ప్రధానంగా వినియోగదారులను వేధిస్తున్న అంశం "ఫేక్ డెలివరీ మెసేజ్‌లు" సిలిండర్ ఇంటికి రాకపోయినా, ఫోన్‌లకు మాత్రం 'సక్సెస్‌ఫుల్ డెలివరీ' అని మెసేజ్‌లు వస్తుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది. అసలు గ్యాస్ స్టాక్ లేనప్పుడు మెసేజ్‌లు ఎలా వస్తున్నాయని వినియోగదారులు నిలదీస్తున్నారు.

### బ్లాక్ మార్కెట్ ఆరోపణలు..

సామాన్య వినియోగదారులకు అందాల్సిన సిలిండర్లను ఏజెన్సీ నిర్వాహకులు పక్కదారి పట్టిస్తున్నారని బహిరంగంగానే ఆరోపణలు వస్తున్నాయి. అధిక లాభాల కోసం హోటళ్లకు,



వాణిజ్య అవసరాలకు బ్లాక్‌లో విక్రయిస్తూ, లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. పనులు మానుకొని రోజూ ఏజెన్సీ చుట్టూ తిరగలేక కష్టజీవులు నానా అవస్థలు పడుతున్నారు.




### ఉన్నతాధికారులు స్పందించాలి

ఏజెన్సీ నిర్వాహకుల తీరుతో విసిగిపోయిన మేడ్చల్ మండల ప్రజలు తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని వేడుకుంటున్నారు. డెలివరీ మెసేజ్‌ల వెనుక ఉన్న మర్మాన్ని బయటపెట్టి, నిరంతరాయంగా




గ్యాస్ సరఫరా అయ్యేలా చూడాలని, బాధ్యులైన ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో
# పాల్గొన్న మండల అధ్యక్షుడు



మంథని ( ప్రశ్న న్యూస్) ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో పెరిక కులస్తుల ఆరాధ్య దైవమైన చిన్నయ్య-పెద్దయ్య విగ్రహ ప్రతిష్టాపనలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పాల్గొని పూజలు నిర్వహించిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ మచ్చుపేట గ్రామ సర్పంచ్ చిలువేరు జ్యోతి లక్ష్మణ్ . ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ , సీతంపేట సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదయ్య. మచ్చుపేట ఉప సర్పంచ్ దొంతుల రాకేష్, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమారస్వామి వార్డు సభ్యులు కలవైన దేవరాజ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవిందుల ఆనంద్, దుండే రాజేందర్, గొర్ల వెంకన్న గొర్ల కొమరయ్య, అలిశెట్టి రాంబాబు, గొర్ల వెంకటేష్, పెరికకుల సంఘ పెద్దలు పాల్గొని పూజలు నిర్వహించి ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లవేళలా ప్రజలకు కలగజేయాలని ప్రార్థనలు చేయడం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ఉమారాణి చేసిన సేవలు మరువలేం

**- మాజీ సర్పంచ్ ఉమారాణి సేవలను గుర్తు చేసుకున్న గ్రామస్తులు**

**- ఘనంగా వచ్చునూర్ మాజీ సర్పంచ్ ఉప్పులేటి ఉమారాణి జన్మదిన వేడుకలు**



తిమ్మాపూర్ (ప్రశ్న న్యూస్) కరీంనగర్ జిల్లా,తిమ్మాపూర్ మండలం,వచ్చునూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పులేటి ఉమారాణి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఆమె కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ, ఉప్పులేటి ఉమారాణి గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆమె సర్పంచ్‌గా ఉన్న కాలంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. సమాజ సేవ పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవ చేయాలని, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాస శివరాత్రి వేళ - రాజన్న ఆలయంలో
# భక్తిరసపూరిత పూజలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉదయం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. సాయంత్రం మహా లింగార్చన కార్యక్రమంలో భాగంగా 365 జ్యోతులను వెలిగించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దీపాల కాంతిలో ఆలయం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. ఈ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వర్, సురేష్ ఆధ్వర్యంలో అర్చకులు,వేద పండితులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## వేసవిలో ఈతకు వెళ్లే విద్యార్థులకు
# జాగ్రత్తలు అవసరం

**- భాజపా సీనియర్ నేత, కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ :అనుమల్ల చంద్రమౌళి**



కొత్తపల్లి (ప్రశ్న న్యూస్) వేసవి కాలాన్ని పురస్కరించుకొని భాజపా కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు, కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి విద్యార్థులు బావులు, చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళ్లే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమతి లేకుండా లోతైన నీటిలోకి వెళ్లకూడదని, పెద్దల పర్యవేక్షణలోనే ఈత కొట్టాలని, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. అలాగే భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించి ప్రాణాలకు ముప్పు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# యువతలో ఉత్సాహం నింపిన కేసీఆర్ కప్ క్రీడా పోటీలు

**- గ్రామీణ యువత ప్రతిభకు వేదికగా "కేసీఆర్ కప్ "**

**- విజేతలైన క్రీడా కారులందరికీ శుభాకాంక్షలు**

**- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు : చెన్నాడి అమిత్ కుమార్**

**- స్తంభంపల్లిలో క్రీడా హోరు - రూ. 50 వేల బహుమతి గెలిచిన కోరెం - బూరుగుపల్లి టీమ్**

**- పెరుక మహేష్ వ్యూహలతో విజేతగా నిలిచిన కోరెం-బూరుగుపల్లి టీమ్**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, స్తంభంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, ఎంపీటీసీ పరిధి గ్రామాల మధ్య నిర్వహించిన కేసీఆర్ కప్--2026 క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ పోటీల్లో కోరెం, బూరుగుపల్లి గ్రామాల సంయుక్త జట్టు అద్భుత ప్రదర్శనతో బోయినిపల్లి జట్టుపై విజయదుందుభి మ్రోగించింది. ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగగా, కోరెం--బూరుగుపల్లి జట్టు మండల బౌలింగ్ ఓపెనర్, బీఆర్ఎస్ బూరుగుపల్లి గ్రామశాఖ అధ్యక్షులు పెరుక మహేష్ సూచనలు, వ్యూహాలతో ఆధిపత్యం చాటుకొని విజేతగా నిలిచింది. ఈ విజయంతో జట్టు రూ.50,000 నగదు బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు,గ్రామ ప్రజలు విజేత జట్టును అభినందించి క్రీడాకారుల ప్రతిభను ప్రశంసించారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెన్నాడి అమిత్ కుమార్ మాట్లాడుతూ, "గ్రామీణ స్థాయిలో నిర్వహించే కేసీఆర్ కప్ వంటి పోటీలు యువతలో ప్రతిభను వెలికితీసి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిస్తున్నాయి. విజేత జట్లతో పాటు పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు అభినందనీయుడు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలి" అని, విజయంలో భాగస్వామ్యులైన ప్రతీ క్రీడా కారునికి పేరు పేరునా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.

# సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలి

**- ప్రజా పాలన కార్యక్రమాలతో గ్రామాల అభివృద్ధి**

**- బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ : బోయిని ఎల్లేష్ యాదవ్**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలపై గురువారం కొత్తపేట గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి రాచకొండ శరత్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బోయినిపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాలు గ్రామాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. రైతులు, మహిళలు, యువతకు అందుతున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. సదస్సులో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక కిడ్నాప్ అత్యాచారం కేసులో ఇద్దరు అరెస్ట్








సిద్దిపేట జిల్లా ప్రతినిధి (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లాలో సంచలనం రేపిన మైనర్ బాలిక కిడ్నాప్, అత్యాచారం ఘటనలో పోలీసులు కీలక చర్యలు చేపట్టి ప్రధాన నిందితుడితో పాటు సహకరించిన మరో వ్యక్తిని అరెస్టు చేశారు. ములుగు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన యువకుడు, అనంతరం ఆమెపై దురాగతానికి పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగించింది. గజ్వేల్ సిఐ రవిరాజు వివరాల ప్రకారం, బాధిత బాలిక గజ్వేల్‌లో చదువుకుంటుండగా, అదే గ్రామానికి చెందిన పగిడిపల్లి భాను ప్రసాద్ ఆమెను ప్రేమిస్తున్నానని నమ్మబలికి దగ్గరయ్యాడు. కొంతకాలంగా ఆమెను వెంటాడుతూ ఒత్తిడి తీసుకొచ్చిన భాను ప్రసాద్ చివరకు ఆమెను మోసం చేసి గజ్వేల్‌కు తీసుకెళ్లాడు. అక్కడ ఉన్న ఎస్వీ గ్రాండ్ లాడ్జిలో ఆమెను ఉంచి శారీరక దుర్వినియోగానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటన అనంతరం బాలిక గర్భవతిగా మారిన విషయం వెలుగులోకి రావడంతో కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు. వెంటనే వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఆధారంగా సేకరించి నిందితుడి కదలికలను ట్రాక్ చేసి అరెస్టు చేశారు. ఈ కేసులో సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లాడ్జి నిర్వాహకుడు ఎర్ర రాజశేఖర్ రెడ్డి పై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. మైనర్ బాలికను సరైన ధృవపత్రాలు లేకుండా గది ఇవ్వడం, నిందితుడికి సహకరించడం వంటి ఆరోపణలు ఆయనపై నమోదయ్యాయి. గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు మాట్లాడుతూ బాలికపై జరిగిన అన్యాయానికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిందితులను బుధవారం అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచినట్లు చెప్పారు. అదేవిధంగా మైనర్ బాలికల భద్రత విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద పరిణామాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ ఘటనతో గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులకు కఠిన శిక్షలు విధించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కర్నూలు జిల్లా రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి




అమరావతి(ప్రశ్న న్యూస్) కర్నూలు జిల్లా చిలకలడోన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టెంపో వాహనం-లారీ ఢీకొన్న ప్రమాదంలో 8 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై సీఎం ఆరా తీశారు. కర్ణాటకకు చెందిన భక్తుల వాహనం మంత్రాలయం దర్శనానికి వస్తుండగా తెల్లవారుజామున 3.30 గంటలకు ప్రమాదం జరిగిందని, ఘటనా స్థలంలోనే 8 మంది మృతి చెందారని వివరించారు. గాయపడిన 10 మందికి ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని, తీవ్రంగా గాయపడిన వారిని కర్నూలు జీజీహెచ్‌కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు వివరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కీర్తిశేషులు అయిత నాగమణి దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య నాయకులు



గజ్వేల్ (ప్రశ్న న్యూస్)సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ మాతృమూర్తి కీర్తిశేషులు అయిత నాగమణి దశదిన ఖర్మ కార్యక్రమం గురువారం ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు, గజ్వేల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.బి. ప్రభాకర్, సిద్దిపేట జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సీ. సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కీర్తిశేషులు అయిత నాగమణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయిత సత్యనారాయణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## నిఖిల్ 'స్వయంభు' నుంచి 'రారా ధీవరా' సాంగ్ రిలీజ్

యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ కథానాయకుడిగా నటిస్తున్న భారీ పీరియాడిక్ చిత్రం 'స్వయంభు'. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ తాజాగా తొలి పాటను విడుదల చేశారు. 'రారా ధీవరా' పేరుతో గురువారం విడుదలైన ఈ సింగిల్, సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. బ్లాక్‌బస్టర్ మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ అందించిన సంగీతం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. భక్తి, పరాక్రమం కలగలిపిన థీమ్‌తో ఈ పాటను స్వరపరిచారు. రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యానికి, సంతోష్ వెంకీ తన గాత్రంతో ప్రాణం పోశారు. వైకుంఠ ఏకాదశి నేపథ్యంతో మొదలయ్యే ఈ గీతం, కథానాయకుడు ఒక యోధుడిగా పరివర్తన చెందే ఘట్టాన్ని పవర్‌ఫుల్‌గా ఆవిష్కరించింది. ఈ పాటను 500 మందికి పైగా డ్యాన్సర్లతో అత్యంత భారీ స్థాయిలో చిత్రీకరించారు. నిఖిల్, నభా నటేష్‌లపై చిత్రీకరించిన విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ పాట విడుదల సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ, ""రారా ధీవరా' పాట నా పాత్రలోని స్ఫూర్తిని, దాని తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ పాట కోసం పడిన కష్టం, ఎమోషన్ చాలా ప్రత్యేకం" అని తెలిపారు. సంగీత దర్శకుడు రవి బస్రూర్ మాట్లాడుతూ, "పాత్రను, కథను ఉన్నత స్థాయిలో నిలబెట్టే పవర్‌ఫుల్ సౌండ్‌ను ఈ పాట ద్వారా తీసుకురావాలనుకున్నాం" అని వివరించారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నభా నటేష్, సంయుక్త హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్ నిర్మిస్తుండగా, ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ పాట విడుదలైంది.

## మోహన్ బాబును ఆటపట్టించిన చిన్నారి అవ్రామ్



వెండితెరపై గంభీరమైన స్వరంతో, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే 'కలెక్షన్ కింగ్' మంచు మోహన్ బాబుకు తన మనవడి రూపంలో ఒక క్యూట్ సవాల్ ఎదురైంది. మంచు విష్ణు కుమారుడు అవ్రామ్ భక్త మంచు తన తాతయ్యనే అనుకరిస్తూ అల్లరి చేసిన వీడియో ఇప్పుడు నెటిజన్లను కడుపుబ్బ నవ్విస్తోంది. సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్న ఈ వీడియోలో, తాత-మనవళ్ల మధ్య సాగిన సరదా సంభాషణ అందరినీ ఆకట్టుకుంటోంది. సాధారణంగా మోహన్ బాబు ఎదురుపడితేనే ఇండస్ట్రీలో ఎవరైనా ఎంతో వినయంగా ఉంటారు, కానీ చిన్నారి అవ్రామ్ మాత్రం అస్సలు తగ్గలేదు. తాతయ్య సైలెంట్‌గా ఉండమని వారించినా, ఏమాత్రం బెదరకుండా తనదైన శైలిలో 'ఏంటీ బాబూ..' అంటూ ఎదురు ప్రశ్నించి మోహన్ బాబునే ఆశ్చర్యపరిచాడు. మనవడి ముద్దు ముద్దు మాటలకు ఆ గంభీరమైన నటుడు కూడా మెత్తబడిపోయి, ముసిముసి నవ్వులు చిందిస్తూ ఉండిపోయారు. చివరకు ఎంతో స్టైల్‌గా 'బై బాబూ' అంటూ అవ్రామ్ అక్కడి నుంచి వెళ్లిన తీరు చూస్తుంటే, డైలాగ్ కింగ్ ముందే డైలాగులు పేల్చే వారసుడు వచ్చేసాడని అభిమానులు మురిసిపోతున్నారు. ఎంతటి కఠినమైన క్రమశిక్షణ గల వారైనా మనవడి అల్లరి ముందు లొంగిపోవాల్సిందేనని ఈ వీడియో నిరూపిస్తోంది.



### తన ఫొటోలతో ప్రచారం చేసుకున్నారంటూ

## తమన్నా పిటిషన్.. కొట్టివేసిన హైకోర్టు

'పవర్ సోప్స్' కంపెనీపై ప్రముఖ సినీ నటి తమన్నా దాఖలు చేసిన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. తన ఆరోపణలకు సంబంధించి ఆమె తగిన సాక్ష్యాలు చూపలేకపోవడంతో న్యాయస్థానం పిటిషన్‌ను తోసిపుచ్చింది. బ్రాండ్ ప్రమోషన్స్‌కు సంబంధించి తమన్నా, పవర్ సోప్స్ కంపెనీ మధ్య 2008లో ఒప్పందం కుదిరింది.

దీని ప్రకారం 2009 అక్టోబర్ వరకు తమన్నా ఫొటోలతో పవర్ సోప్స్ ప్రచారం చేసుకోవడానికి అనుమతి ఉంది. అయితే ఒప్పందం గడువు ముగిసినప్పటికీ 2010-2011 మధ్య ఈ సంస్థ తన ఫొటోలను అనుమతి లేకపోయినప్పటికీ ఉపయోగించుకుందని తమన్నా ఆరోపించారు. ఇందుకు గాను తనకు రూ.1 కోటి పరిహారం నష్టపరిహారం ఇప్పించాలని కోర్టును ఆశ్రయించారు. అయితే ఇందుకు సంబంధించి సాక్ష్యాలు చూపలేదంటూ కోర్టు తమన్నా పిటిషన్‌ను కొట్టివేసింది.

## సమ్మర్ వెకేషన్‌లా అనిపిస్తుంది

నూతన నటీనటులను ప్రోత్సహిస్తూ కేఏ ప్రొడక్షన్స్ పతాకంపై కిరణ్ అబ్బవరం నిర్మిస్తున్న చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ హీరోహీరోయిన్లుగా పరిచయం అవుతున్నారు. ముని దర్శకుడు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడిక్ డ్రామాగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సినిమా మంచి సమ్మర్ వెకేషన్‌లా అనిపిస్తుందని, తిమ్మరాజుపల్లి అనే ఊరిలో జరిగిన సంఘటనల నేపథ్యంలో వినోదం, థ్రిల్లింగ్ అంశాలతో మెప్పిస్తుందని, చిన్న బడ్జెట్‌లో ఇంత క్వాలిటీగా సినిమా చేయొచ్చా అని అందరూ ఆశ్చర్యపోతారని కిరణ్ అబ్బవరం అన్నారు. చిన్న చిత్రాల్లో ఈ సినిమా ఓ బెంచ్ మార్క్ క్రియేట్ చేయబోతున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ నేపథ్యంలో ఆహ్లాదభరిత కథాంశంతో అందరికి నచ్చే చిత్రమిదని దర్శకుడు వి.మునిరాజు అన్నారు. కొత్తవారైనా నటీనటులందరూ అద్భుతమైన పర్ఫార్మెన్స్ కనబరిచారని ఈటీవీ విన్ బిజినెస్‌హెడ్ సాయికృష్ణ ప్రశంసించారు.



# 'యూత్' మూవీ రివ్యూ!




తమిళంలో రూపొందిన రొమాంటిక్ కామెడీ సినిమానే 'యూత్'. కెన్ కరుణన్ .. అనిష్మా అనిల్ కుమార్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి కెన్ కరుణాస్ దర్శకత్వం వహించాడు. మార్చి 19వ తేదీన థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, ఈ రోజు నుంచే 'నెట్ ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కి వచ్చింది. 'యూత్'ను దృష్టిలో పెట్టుకుని నిర్మించిన ఈ సినిమా, పూర్తిస్థాయిలో వాళ్లను అలరించిందా లేదా అనేది చూద్దాం. ఉన్నికృష్ణన్ (సూరజ్ వెంజరముడు) సరోజ ( దేవదర్శిని) భర్యాభర్తలు. వారి సంతానమే ప్రవీణ్ (కరుణాస్). ఉన్నికృష్ణన్ ఒక బేకరీ నడుపుతూ, మిడిల్ క్లాస్ ఫ్యామిలీని నెట్టుకొస్తుంటాడు. భార్యాభర్తలు కష్టపడుతూ, కొడుకును కార్పొరేట్ జూనియర్ కాలేజ్ లో చదివిస్తుంటారు. తమ కొడుకు బాగా చదువుకుని తమని ఉద్ధరిస్తాడనే బలమైన నమ్మకంతో సరోజ ఉంటుంది. అతను మాత్రం లవ్ అంటూ కాలేజ్ లో అమ్మాయిల వెంట తిరుగుతుంటాడు. అదే కాలేజ్ లో చదువుతున్న ప్రేషిక (మీనాక్షి దినేశ్)ను ప్రవీణ్ ప్రేమిస్తుంటాడు. ఆమె కూడా అతనిని ఆరాధిస్తూ ఉంటుంది. ఒకసారి ఆమె అత్యవసరంగా తన ఊరు వెళ్లవలసి వస్తుంది. అక్కడి నుంచి ఆమె తిరిగి వచ్చేలోగా, ప్రవీణ్ ను సోనాల్ (ప్రియాన్షు యాదవ్) ఆకట్టుకుంటుంది. సోనాల్ తో ప్రవీణ్ చనువుగా ఉండటాన్ని ప్రేషిక గమనిస్తుంది. తాను ఊరెళ్లి వచ్చేలోగా ప్రవీణ్ మారిపోయాడని ఆమె భావిస్తుంది. ఈ ఇద్దరి ప్రేమతో ప్రవీణ్ చదువును పూర్తిగా నిర్లక్ష్యం చేస్తాడు. ఇక గంగవల్లి (అనిష్మా అరుణ్ కుమార్) కూడా అదే కాలేజ్ లో చదువుతూ ఉంటుంది. ఒక చిన్నపాటి గొడవతోనే వాళ్లిద్దరి పరిచయం జరుగుతుంది. అప్పటి నుంచి ఆమె అతనితో స్నేహంగా ఉండటం మొదలుపెడుతుంది. ఆమె కూడా తనని ప్రేమిస్తుందనే ప్రవీణ్ భావిస్తాడు. ఒక వైపున ప్రేషిక ..ఒక వైపున సోనాల్ .. మరొక వైపున గంగవల్లి. ఈ ముగ్గురిలో ఎవరి ప్రేమ నిజమైంది? చివరికి ఎవరితో కలిసి ప్రయాణించాలని ప్రవీణ్ నిర్ణయించుకుంటాడు? చదువు విషయంలో తన పేరెంట్స్ కోరికను అతను నెరవేర్చగలుగుతాడా? అనేది కథ. మిడిల్ క్లాస్ పేరెంట్స్ ఆశలు .. కలలు దాదాపుగా ఒకేలా ఉంటాయి. తమ పిల్లలు పెద్ద చదువులు చదవాలనీ .. పెద్ద ఉద్యోగాలు చేయాలని భావిస్తారు. అందుకోసం ఎన్ని కష్టాలైనా భరిస్తుంటారు. కానీ టీనేజ్ లోకి .. కాలేజ్ క్యాంపస్ లోకి అడుగుపెట్టిన స్టూడెంట్స్ ఆలోచనలు వేరుగా ఉంటాయి. అప్పటివరకూ అందని స్వేచ్ఛ తమకి లభించిన ఆనందంలో ఉంటారు. ఒక కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుభూతిని పొందుతుంటారు. అందం .. ఆకర్షణ .. అనే విషయాల పట్ల వాళ్లు ఆసక్తిని చూపుతుంటారు. అప్పటివరకూ ఉన్న అడ్డుగోడలు తొలగిపోయినట్టుగా భావిస్తూ, అమ్మాయిలతో స్నేహానికి .. ఆ స్నేహాన్ని ప్రేమగా మార్చడానికి ప్రయత్నిస్తుంటారు. తాము చదువుకోవడానికి వచ్చామని గానీ, తమపైనే తమ పేరెంట్స్ ఆశలు పెట్టుకున్నారనే ఆలోచన గాని వారికి ఉండవు. ప్రేమ అనే రెండు అక్షరాల చుట్టూనే వాళ్లు ప్రదక్షిణ చేస్తుంటారు. అలా చదువును గాలికొదిలేసి లవ్వంటూ తిరిగిన ఒక యువకుడి చుట్టూ దర్శకుడు అల్లుకున్న కథనే ఈ సినిమా. స్నేహం .. ఆకర్షణ .. ప్రేమ ఈ మూడు అంశాలను టచ్ చేస్తూ దర్శకుడు ఈ కథను నడిపించాడు. కథలో భాగంగా .. అంచలంచెలుగా ఈ విషయాన్ని అనుభవంలోకి వచ్చేలా చేసిన తీరు మెప్పిస్తుంది. ఈ మూడింటి మధ్య ఉన్న తేడాను స్పష్టంగా చెప్పడానికి చేసిన ప్రయత్నం ఆకట్టుకుంటుంది. టీనేజ్ లో .. కొత్తగా కాలేజ్ క్యాంపస్ లోకి అడుగుపెట్టిన తరువాత, కొంతమంది స్నేహాన్ని ప్రేమ అనుకుంటారు .. మరికొంతమంది ఆకర్షణను ప్రేమ అనుకుంటారు. మరి అసలైన ప్రేమ ఎలా ఉంటుంది? అనే ఆలోచనను రేకెత్తిస్తూ ఈ కథను ఆవిష్కరించిన విధానం మనసుకు పట్టుకుంటుంది. నిజమైన ప్రేమలో స్వార్థం ఉండదు .. అలాంటి ప్రేమను తల్లిదండ్రులు మాత్రమే పంచగలరు అనే సందేశాన్ని ఇచ్చిన తీరు మనసును కదిలిస్తుంది. ఈ సినిమా మొదలైన దగ్గర నుంచి చివరివరకూ ఎక్కడా బోర్ అనిపించదు. ఎవరి కాలేజ్ లైఫ్ ను వాళ్లకి గుర్తుచేస్తూ ఈ కథ కొనసాగుతుంది. ప్రేమ .. అల్లరి .. అలకలు .. గొడవలు .. మందలింపులు .. ఎమోషన్స్ ఇలా అన్నిటినీ కలుపుకుంటూ వెళుతుంది. అందువలన ఆడియన్స్ కి వెంటనే కనెక్ట్ అవుతుంది. ఆర్టిస్టులంతా కూడా ఎవరి పాత్రలో వాళ్లు జీవించారు. విక్కీ ఫొటోగ్రఫీ .. జీవీ ప్రకాశ్ కుమార్ నేపథ్య సంగీతం .. నాష్ ఎడిటింగ్ కథకు మరింత బలాన్ని అందిస్తాయి. 'నలుగురిలో విలువను పెంచేది .. మర్యాదానిచ్చేది .. జీవితాలను మార్చగలిగేది చదువు మాత్రమే. లవ్వంటూ సమయాన్ని వృథా చేసుకుని .. భవిష్యత్తును పాడుచేసుకోవద్దు. నిజమైన ప్రేమను పంచేది పేరెంట్స్ మాత్రమే. వాళ్ల కలను నిజం చేయడానికి కష్టపడండి' అనే సందేశంతో కూడిన సినిమా ఇది. ఎలాంటి అభ్యంతరకరమైన సన్నివేశాలు లేని ఈ సినిమాను ఫ్యామిలీతో కలిసి చూడొచ్చు.

# తమిళంలో బంపరాఫర్



'కాంతార-2' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపును దక్కించుకుంది కన్నడ భామ రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఈ సొగసరి భారీ ఆఫర్లతో బిజీగా ఉంది. ఇప్పటికే తెలుగులో ఎన్టీఆర్ 'డ్రాగన్', కన్నడంలో యశ్ 'టాక్సిక్'లో కథానాయికగా నటిస్తున్న ఆమె తాజాగా తమిళంలో అగ్ర హీరో ధనుష్ సరసన నటించే అవకాశాన్ని దక్కించుకుంది. ధనుష్ తన 57వ చిత్రాన్ని తమిళరస పద్యముత్తు దర్శకత్వంలో చేయబోతున్నారు. ఇందులో కథానాయికగా రుక్మిణి వసంత్‌ను ఖరారు చేశారు. తమిళంలో ఏస్, మదరాసి చిత్రాలు ఆమెను నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో కోలీవుడ్‌లో మంచి బ్రేక్‌నిచ్చే సినిమా కోసం ఎదురుచూస్తున్నదీ భామ. తాజా ఆఫర్‌తో తమిళంలో రుక్మిణి కెరీర్ మలుపు తిరగడం ఖాయమంటున్నారు.

## వరుణ్‌తేజ్‌కు శస్త్రచికిత్స



హీరో వరుణ్‌తేజ్ తాజా చిత్రం 'బరి' సినిమా ఇటీవలే ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సినిమా చిత్రీకరణలో భాగంగా వరుణ్‌తేజ్ వాలీబాల్ ప్రాక్టీస్ చేస్తుండగా మోకాలికి తీవ్రగాయమైంది. దాంతో ఆయనకు శస్త్రచికిత్సను నిర్వహించారు. ఈ విషయాన్ని ఆయన సోదరి, చిత్ర నిర్మాత నిహారిక కొణిదెల తన సోషల్‌మీడియా ద్వారా తెలియజేశారు. 'వాలీబాల్ గేమ్ ప్రాక్టీస్ సందర్భంగా అన్నయ్య గాయపడ్డారు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తయింది.

ప్రస్తుతం అన్నయ్య డాక్టర్ల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటున్నారు. త్వరలో ఆయన పూర్తిగా కోలుకుంటారని భావిస్తున్నాం. ఈ సమయంలో మాకు అండగా నిలిచి ప్రేమాభిమానాలు చూపించిన వారందరికి ధన్యవాదాలు' అని నిహారిక పేర్కొన్నారు. వరుణ్‌తేజ్‌కు శస్త్రచికిత్స కారణంగా షూటింగ్ కొన్ని వారాల పాటు వాయిదా పడనున్నట్లు తెలిసింది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై నిహారిక కొణిదెల నిర్మిస్తున్న 'బరి' చిత్రానికి యదు వంశీ దర్శకత్వం వహిస్తున్నారు.

# ప్రత్యేక నియోజకవర్గం కావాలి జగదేవపూర్ ఉప సర్పంచ్ మచ్చ గణేష్



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) జగదేవపూర్ మండలం పరిసర ప్రాంత ప్రజలకు ఉప సర్పంచ్ మచ్చ గణేష్ నమస్కారం తెలిపారు. ఇటీవల సోషల్ మీడియాలో దేశవ్యాప్తంగా డిలిమిటేషన్, తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల పెంపు అంశంపై వార్తలు వైరల్ అవుతున్న నేపథ్యంలో, జగదేవపూర్ మండల ప్రజల సమస్యలను ప్రస్తావించారు.సిద్దిపేట జిల్లాలోనే అతి పెద్ద మండలంగా, ఉమ్మడి మెదక్ జిల్లాలో నాలుగో అతిపెద్ద మండలంగా ఉన్న జగదేవపూర్ అభివృద్ధిలో మాత్రం వెనుకబడిపోయిందని అన్నారు. గత 25 సంవత్సరాలుగా మండలానికి తగిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని, ప్రజలు కేవలం ఎన్నికల సమయంలో ఓటు వేసేందుకు మాత్రమే పరిమితమయ్యారని విమర్శించారు.మండలంలో ఉన్న సహజ వనరులతోనే కొంతమేర అభివృద్ధి సాధ్యమైందని, ప్రభుత్వాల నుంచి ఆశించిన స్థాయి అభివృద్ధి జరగలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో జగదేవపూర్‌కు ప్రత్యేక నియోజకవర్గ హోదా అవసరమని పేర్కొన్నారు. అందుకోసం అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు ఒక్కటై, జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు చేసి ప్రత్యేక నియోజకవర్గం సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# ముంపు బాధితుల ఒంటరి మహిళలు, పురుషుల పక్షాన కోర్టు తీర్పు - సిఐటియు హర్షం



గజ్వేల్(ప్రశ్న న్యూస్) మల్లన్న సాగర్ ముంపు బాధితులలో ఒంటరి మహిళలు, పురుషులను కుటుంబాలుగా పరిగణించి ఆర్ అండ్ ఆర్ (ఆర్‌ఆర్) ప్యాకేజీలు ఇవ్వాలని కోర్టు ఇచ్చిన తీర్పుపై సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి హర్షం వ్యక్తం చేశారు.స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ కారణంగా ముంపునకు గురైన గ్రామాల్లో ఒంటరి మహిళలు, పురుషులను కుటుంబాలుగా గుర్తించకపోవడం వల్ల వారికి ప్యాకేజీలు అందలేదని చెప్పారు. ఈ అన్యాయంపై బాధితులు కోర్టును ఆశ్రయించగా, కోర్టు వారి పక్షాన తీర్పు ఇవ్వడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ తీర్పుతో ప్రజలకు న్యాయ వ్యవస్థపై మరింత నమ్మకం పెరిగిందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు.దాదాపు ఎనిమిదేళ్లుగా అన్యాయం ఎదుర్కొంటున్న బాధితులకు ఇప్పుడు న్యాయం లభించడం ముంపు గ్రామాల ప్రజల విజయమని అన్నారు. న్యాయం కోసం పోరాడిన బాధితులు, వారికి సహకరించిన న్యాయవాదులు, గ్రామ యువతకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని చెప్పారు.ఈ తీర్పు నేపథ్యంలో, ఇంకా కోర్టును ఆశ్రయించని ఒంటరి మహిళలు, పురుషులను కూడా కుటుంబాలుగా గుర్తించి వారికి వెంటనే ప్యాకేజీలు అందించాలని సిఐటియు డిమాండ్ చేసింది. అలాగే ఇప్పటికే పరిహారం అందని బాధితులను ఆదుకోవాలని, ముంపు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే భవిష్యత్తులో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# తెలంగాణ మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న

**- బోయినిపల్లి కేంద్రంగా పరీక్షలు**

**- ప్రిన్సిపాల్ : ఎరువ రఘునాథ్ సూచనలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ మోడల్ పాఠశాలల్లో 2026-2027 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రవేశ పరీక్షలు ఈ నెల 19న (ఆదివారం) నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ తెలిపారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశాలకు ఈ పరీక్షలు నిర్వహించబడనున్నాయి. 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతుంది. అలాగే 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్షలు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించబడతాయి.ఈ ప్రవేశ పరీక్షలను స్థానిక బోయినిపల్లి మోడల్ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.పరీక్షలో మొత్తం 100 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. అభ్యర్థులు సమాధానాలను ఓఎంఆర్ షీట్‌పై గుర్తించాల్సి ఉంటుంది. హాల్ టికెట్‌లో ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# సేవా స్ఫూర్తితో నిరంతర అన్నదాన సేవలందిస్తున్న "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్"

**- దాతల సహకారంతో గత 1822వ రోజులుగా అన్నదానం**




వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో "మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు" ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిరంతరంగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం గురువారం నాటికి 1822వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలు,అన్నార్థులకు భోజనాన్ని పంపిణీ చేశారు.గురువారం అన్నదాతలుగా పుట్టినరోజు సందర్భంగా వస్తాద్ రాజేష్ -- సాహిత్య దంపతులు సేవలందించారు. అలాగే శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు -- స్నేహలత దంపతులు, ప్రతాప -- స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ -- జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ -- సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ -- బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.రామడుగు శ్రీలత కుటుంబానికి చెందిన ప్రజ్ఞ -- శరత్ చంద్ర దంపతులు, శిరీష -- సాయిచంద్ర దంపతులు, శర్వాణి -- రవిచంద్ర దంపతులు, అలాగే హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ కూడా ఈ సేవా కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యారు.ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మధు, మహేష్ మాట్లాడుతూ, పుట్టినరోజులు, పెళ్లిరోజులు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో పేదలకు ఒకపూట భోజనం అందించేందుకు ఆసక్తి ఉన్న దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలన్నారు. ఇందుకోసం 9246939388 నంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్, సగ్గు రాహూల్, పసుల శ్రీధర్ తదితరులు పాల్గొని అన్నదానాన్ని విజయవంతం చేశారు.

# అభివృద్ధికి మారుపేరు మంత్రి శ్రీధర్ బాబు.

**- రాష్ట అభివృద్ధిలో మంథనినీ మోడల్గా తీర్చిదిద్దుతా.**

**- అభివృద్ధిలో పరుగులు పెట్టనున్న మంథని**

**- మంథనికి అధిక నిధులు వెచ్చించిన మంత్రి శ్రీధర్ బాబు**

**- చివరి దశకు చేరిన పలు అభివృద్ధి పనులు.**

**- శ్రీపాదరావు ఆశయ సాధనలో మంత్రి శ్రీధర్ బాబు.**



మంథని( ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని



నియోజకవర్గం అభివృద్ధికి వందలాది కోట్లు నిధులు వెచ్చించారు.అందులో మంథని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ భవనం, వ్యవసాయ సహకార సంఘం భవనం, మంథని పట్టణంలో డ్రైనేజులు, సిసి రోడ్లు దాదాపు పూర్తి అయ్యాయి.దాంతో పాటు మంథని 50 పడకల ఆసుపత్రి, సమీకృత కార్యాలయాల సముదాయంతో పాటు పలు అభివృద్ధి పనులు నిర్మాణంలో ఉన్నాయి.రాష్టములో కీలకంగా ఉన్న మంత్రి ఓ వైపు రాష్ట్ర అభివృద్ధితో పాటు మంథని నియోజకవర్గం వైపు ప్రత్యేక ద్రుష్టి పెట్టారు.దింతో వివిధ అభివృద్ధి పనులకు కోట్లాది నిధులను అభివృద్ధి కొరకు మంజూరు ఈచేశారు.నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చివరి దశలో ఉన్నాయి.దింతో రాష్ట అభివృద్ధిలో మంథని మోడల్ గా మారనుంది.మంథని నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టనుంది.దింతో మంథని నియోజకవర్గం ప్రజలు సంతోష వ్యక్తం



చేస్తున్నారు.అభివృద్ధికి మారుపేరు మంత్రి శ్రీధర్ బాబు కోట్లాది రూపాయలు తెచ్చి మంథని రెవెన్యూ డివిజనల్ ఆఫీసు స్థానంలో ఉన్న కొత్త ఆఫీసును మున్సిపల్ ఆఫీసు తో పాటు ఫోర్ లైన్స్ రోడ్లను విజయవంతంగా పూర్తి చేయడానికి శ్రీధర్ బాబు సహకారం ఎంతో ఉందని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతగానో నోచుకుందని ప్రజలు చర్చించుకుంటున్నారు అంతేకాకుండా నియోజకవర్గంలోని ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా పనిచేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని శ్రీధర్ బాబు కొనియాడారు అంతేకాకుండా వారి సేవలోనే శీను బాబు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తీరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు అని శ్రీపాదరావు పేరును ప్రజల గుండెల్లో నిలపడానికి శ్రీధర్ బాబు ఎంతగానో కృషి చేస్తున్నారు. అని రాజకీయ విశ్లేషకులు మేధావులు కోరుతున్నారు.



# వేములవాడలో విశ్వహిందూ సమ్మేళనానికి ఆహ్వానం

**- సాయిబాబా భక్తులకు పిలుపు**

**- విశ్వహిందూ పరిషత్ సభకు విస్తృత ఏర్పాట్లు**

**- సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి**

**- షిరిడీ సాయి బాబా ఆలయ అధ్యక్షులు**

**- వారాల దేవయ్య పిలుపు**





వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాన్ని విశ్వహిందూ పరిషత్ సోదరులు సందర్శించడం ఆనందదాయకమని ఆలయ నిర్వాహకులు వారాల దేవయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 19, 2026 ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్న విశ్వహిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిశోర్ రావు, శ్యాంసుందర్ కోరిక మేరకు శ్రీ షిరిడి సాయిబాబా భక్త సమాజం సభ్యులు అందరూ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని ఆలయ అధ్యక్షులు వారాల దేవయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఆలయ ఉపాధ్యక్షులు కోనమ్మగారి నాగరాజు, కార్యదర్శి గంప రాజేందర్, కార్యవర్గ సభ్యులు పీచర్ రవీందర్ రావు, కూర రమేష్, కె. శ్రీనివాస్, పి. ప్రియాంక, ఆచార్యులు రాజేంద్ర చారి తదితరులు తమ మద్దతు తెలిపారు. ఇలాంటి ముఖ్యమైన కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేసినందుకు విశ్వహిందూ పరిషత్ సోదరులకు ఆలయ అధ్యక్షులు వారాల దేవయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# తడగొండలో మానవతా వెలుగు... నేత్రదానం ద్వారా ఇద్దరికీ చూపు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన చేపూరి రాజమ్మ అనారోగ్యంతో ఏప్రిల్ 15, 2026 సాయంత్రం మరణించారు. ఆమె మరణానంతరం కుటుంబ సభ్యులు గొప్ప మానవతా దృక్పథంతో నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు.సదాశయ ఫౌండేషన్ సభ్యుడు అయిన కుమారుడు చేపూరి దేవేందర్ నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా, వారు వెంటనే అంగీకరించారు. ఎల్వీ ప్రసాద్ సంస్థకు చెందిన టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు పంపించారు.ఈ సందర్భంగా కుమారుడు-కోడలు చేపూరి దేవేందర్--లక్ష్మి ప్రసన్న, రవీందర్--అరుణ, కూతురు-అల్లుడు శోభ--ఆనంద్ రెడ్డి, మనుమలు, మనుమరాళ్లను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు.సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారు రమేష్, ప్రతినిధులు బర్ల రవీందర్, ఎం. కనకయ్య, ఎం. సత్యం, కయ్యం మల్లయ్య, చేపూరి మహిపాల్, బిరుదు రాజన్నతో పాటు తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు సింగరి రమేష్, గౌరవ అధ్యక్షుడు రేండ్ల కనకయ్య, వార్డు సభ్యుడు బుర్ర రాజు, ముదాం శ్రీనివాస్, చిందం శ్రీనివాస్ తదితరులు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సంఘటన మానవతకు మార్గదర్శకంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన సదస్సు

**- సంక్షేమ ఫలాలపై స్టాళ్ల ద్వారా అవగాహన**

**- బోయినిపల్లి ఎంపీడీఓ : భీమా జయశీల**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తపేట గ్రామంలోని ల్యాద రామయ్య ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం జరిగింది.మండల ప్రత్యేక అధికారి రాచకొండ శరత్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొని స్టాళ్లు ఏర్పాటు చేసి, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలను



వివరించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు సభలో వివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయశీల,మండల పంచాయతీ అధికారి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, చెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమణారెడ్డి, మండలంలోని సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మామూళ్లు ఇచ్చుకో.. అక్రమ నిర్మాణం చేసుకో

**- టౌన్ ప్లానింగ్ ఏసీపీ రమేష్ వ్యవహారం జిహెచ్ఎంసి ఆదాయానికి నష్టం**

**- అమీర్పేట సర్కిల్లో అక్రమ నిర్మాణాల జోరు - అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల్లో ఆగ్రహం**







హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ నగరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఒకటైన అమీర్పేట సర్కిల్ ప్రస్తుతం అక్రమ నిర్మాణాల కేంద్రముగా మారుతోంది. నిబంధనలు పక్కనబెట్టి, అనుమతులు లేకుండా భారీగా నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కళ్లుమూసుకుని కూర్చోవడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. ప్రతిరోజూ కొత్తగా వెలిసే అక్రమ కట్టడాలు అధికారుల పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా అమీర్పేట సర్కిల్ కార్యాలయం ముందు జరుగుతున్న హరి నిర్మాణాలపైనా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా ధరంకరం రోడ్ లో పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, స్పందన లేకపోవడం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయనే సమాచారం స్థానికులు పదేపదే అమీర్పేట సర్కిల్ అధికారులకు అందజేస్తున్నా ఏసిపి రమేష్ కేవలం నోటీసులు ఇచ్చి మౌనం వహించడం వెనుక మామూళ్ల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నోటీసులు ఇచ్చిన తరువాత కూడా నిర్మాణాలు ఆగకపోవడం, కూల్చివేతలు జరగకపోవడం టౌన్ ప్లానింగ్ ఏసీపీ రమేష్ నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు అంటున్నారు. ఇక ఈ అక్రమ నిర్మాణాల వల్ల జిహెచ్ఎంసి ఆదాయానికి కూడా భారీగా గండి పడుతోంది. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల పన్నుల రూపంలో రావాల్సిన ఆదాయం కోల్పోతుండటంతో పాటు, పట్టణ ప్రణాళికకు కూడా విఘాతం కలుగుతోంది. రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి సమస్యలు పెరుగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

### ఫిర్యాదులు చేసిన అధికారుల స్పందన కరువు..


ఎన్ని ఫిర్యాదులు చేసిన అమీర్పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాత, టౌన్ ప్లానింగ్ అధికారులు తూతూ మాత్రంగా చర్యలు తీసుకుంటున్నారు. కఠినంగా వ్యవహరించాల్సిన చోట తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్నారు" అని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే విధంగా అధికారుల ప్రవర్తన ఉందని ఆరోపిస్తున్నారు. సాక్షాత్ సర్కిల్ కార్యాలయం ముందే భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంటే డిప్యూటీ కమిషనర్ సుజాత చర్యలు తీసుకోకపోవడం వెనక అంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో, డిప్యూటీ కమిషనర్ సుజాత స్వయంగా స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నోటీసులకే పరిమితం కాకుండా, వెంటనే కూల్చివేతలు చేపట్టి మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అమీర్పేట సర్కిల్లో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు వెంటనే కట్టడి చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తులో మరింత తీవ్ర పరిణామాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు



స్పందించి చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తారా.? లేక ఇదే విధంగా బాధ్యతారాహిత్యాన్ని కొనసాగిస్తారా.? అన్నది చూడాలి.

# బంధంకుంటను మింగేస్తున్న రియల్ మాఫియా

- కుంటలపై రియల్ మాఫియా కన్ను
- నీటి వనరులపై కాంక్రీట్ కబ్జా.. అధికారుల మౌనం ఎందుకు.?
- నిబంధనలు పక్కనబెట్టి ప్లాట్ల దందా
- రియల్ ఎస్టేట్ కోసం కుంట బలి.. ప్రజల ప్రాణాలకు భవిష్యత్తులో ముప్పు
- ముడుపుల మాయలో అనుమతుల జారీ.? హెచ్ఎండిఏ అధికారులపై అనుమానాలు
- ప్రకృతి వనరులపై దాడి.. కళ్లుమూసిన అధికారులు
- చెరువులు కాపాడాల్సిన వారే భక్షకులా.? ప్రజల ఆగ్రహం
- హైడ్రా ఉన్నా ప్రయోజనం ఏంటి.? నేలమట్టమవుతున్న నీటి వనరులు





మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) ప్రకృతి వనరులను కాపాడాల్సిన అధికారుల కళ్లు గప్పి లేదా వారి సహకారంతోనే ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని ఎల్లంపేట గ్రామంలోని బంధంకుంట (లేక్ ఐడి : 1700/ఎన్/0039) క్రమంగా కనుమరుగవుతోంది. గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 35/పి నుంచి 64/పి వరకు దాదాపు 43,599.51 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 'రాధా స్పేసెస్', 'రాధా మెడోస్' పేరిట వెంచర్ వెలిసింది. అయితే ఈ ప్రాంతం గుండా చెరువు నీరు సహజంగా ప్రవహించే నాళాలు ఉన్నప్పటికీ, వాటిని పూడ్చివేసి నిర్మాణాలు చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నాళాలు మూసివేయడం వల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహం ఆగిపోయి, సమీప ప్రాంతాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టమైన సరిహద్దులు ఉన్నప్పటికీ, రియల్ ఎస్టేట్ వ్యాపారులు యథేచ్ఛగా చెరువు శిఖం భూములను ఆక్రమించి ప్లాట్లుగా మారుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### అధికారిక రికార్డుల్లో వాస్తవాలు..

హెచ్ఎండిఎ మరియు రెవెన్యూ శాఖ సంయుక్తంగా ధృవీకరించిన సర్వే నివేదికల ప్రకారం బంధంకుంటలో మొత్తం ఎఫ్.టి.ఎల్ విస్తీర్ణం 2.00 ఎకరాలు ఉండగా అందులో సర్వే నంబర్ 45, 48/పి, 49/పి, 58/పిలు ఎఫ్.టి.ఎల్ పరిధిలో, 44/పి, 46/పి, 47/పి, 48/పి, 49/పి, 58/పి, 63/పి బఫర్ జోన్ పరిధిలో ఉన్నాయి.

### నిబంధనలను ఉల్లంఘించి ప్లాట్ల దందా..

ఎల్లంపేట గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 35/పి నుండి 64/పి వరకు సుమారు 43,599.51 చదరపు మీటర్ల విస్తీర్ణంలో భారీ వెంచర్ వెలిసింది. హెచ్ఎండిఎ అధికారిక కాడాస్ట్రల్ మ్యాప్ ప్రకారం ఈ ప్రాంతంలో చెరువుకు సంబంధించిన కీలకమైన ఇన్లెట్ మరియు అవుట్లెట్ నాళాలు ఉన్నాయి. అయితే, ప్లాట్లు అమ్మడమే లక్ష్యంగా రియల్ వ్యాపారులు ఈ సహజ బంధంకుంటను పూడ్చివేసి కాంక్రీట్ కట్టడాలు చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

### అనుమతులపై అనుమానాలు..

బఫర్ జోన్ మరియు ఎఫ్.టి.ఎల్ గా గుర్తించిన సర్వే నంబర్లలో ( ఎల్.పి నెంబర్ 000044/ూాూూ/ా×–+/ఎవీణూ/2025) లేఅవుట్ అనుమతులు ఎలా జారీ అయ్యాయన్నది ఇప్పుడు మిస్టరీగా మారింది. క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించకుండానే ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్.ఓ.సి ఇచ్చినట్లు సమాచారం. అధికారులు ముడుపుల మాయలో పడి ప్రకృతి వనరులను బలి ఇస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### వెంచర్ నిర్వాహకులు వేసిన పైపులను తీయించాము : జైపాల్, ఇరిగేషన్ శాఖ డిఈ



వెంచర్ లో నుంచి కాల్వ వెళ్తుంది. ఆ కల్వలో వెంచర్ నిర్వాహకులు వేసిన పైపులు చిన్నగా ఉండడంతో మేము సైజు ఇస్తాము దాని ప్రకారంగా కట్టుకోండి అని తెలిపాము. ప్రస్తుతానికి వెంచర్ లో నడుస్తున్న పనులు నిలిపివేశారు. వెంచర్ వారు వేసిన పైపులను తీయించాము.

## తేజస్వి సూర్యపై కల్వకుంట్ల కవిత నిప్పులు

**- రాజీనామా చేయాలని డిమాండ్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పార్లమెంట్ వేదికగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కార్చిచ్చు రేపాయి. ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోషల్ మీడియా వేదికగా తేజస్వి సూర్యపై విరుచుకుపడ్డారు. నిండు పార్లమెంట్లో తెలంగాణ అస్తిత్వాన్ని, అమరవీరుల త్యాగాలను కించపరిచేలా మాట్లాడటంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నీకు ఎంత ధైర్యం ఉంటే తెలంగాణ ఏర్పాటును ఒక విద్వేషపూరిత విభజనతో పోలుస్తావు? అంటూ నిప్పులు చెరిగారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన తేజస్వి సూర్య తన ఎంపీ పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అంటే ఒక పోరాటమని, కోట్లాది మంది కలల సాకారమని... అటువంటి పవిత్రమైన ఉద్యమాన్ని అగౌరవపరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి బీజేపీ అగ్రనేతలు ఈ వ్యాఖ్యలపై ఎందుకు మౌనంగా ఉన్నారని కవిత ప్రశ్నించారు. సొంత రాష్ట్రాన్ని అవమానిస్తుంటే అడ్డుకోని వారు పదవుల్లో ఉండటానికి అనర్హులని, తెలంగాణ ప్రజలకు వారు సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు.

## ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఢీకొన్న రెండు విమానాలు

**- ఘటనపై విచారణకు ఆదేశించే అవకాశం**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం సాయంత్రం పెను ప్రమాదం తృటిలో తప్పింది. ట్యాక్సీ వేపై ఆకాశ ఎయిర్, స్పైస్‌జెట్‌కు చెందిన రెండు విమానాలు ఒకదానికొకటి స్వల్పంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ప్రయాణికులు, సిబ్బంది సురక్షితంగా బయటపడటంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. విమానాశ్రయ వర్గాల సమాచారం ప్రకారం, స్పైస్‌జెట్‌కు చెందిన బోయింగ్ బీ737-700 విమానం ట్యాక్సీయింగ్ చేస్తుండగా ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో హైదరాబాద్‌కు బయలుదేరేందుకు సిద్ధంగా ఉన్న ఆకాశ ఎయిర్ విమానం క్యూపీ 1406 నిలిపి ఉంది. వేగంగా వస్తున్న స్పైస్‌జెట్ విమానం కుడి రెక్క (రైట్ వింగ్), నిలిపి ఉన్న ఆకాశ విమానం తోక భాగంలోని స్టెబిలైజర్‌ను తాకింది. దీంతో రెండు విమానాల భాగాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటనపై ఆకాశ ఎయిర్ వెంటనే స్పందించింది. తమ విమానం ఆగి ఉన్నప్పుడు మరో విమానం వచ్చి ఢీకొట్టినట్లు ప్రాథమికంగా తెలిసిందని సంస్థ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. "ప్రయాణికులు, సిబ్బంది అందరినీ సురక్షితంగా విమానం నుంచి దించాం. హైదరాబాద్ వెళ్లాల్సిన ప్రయాణికుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం" అని ఆయన వివరించారు. ఈ ఘటన కారణంగా దిల్లీ విమానాశ్రయంలో విమాన రాకపోకలకు పెద్దగా అంతరాయం కలగలేదు. అయితే, దెబ్బతిన్న రెండు విమానాలను అధికారులు పరిశీలన కోసం బేకు తరలించారు. ఈ ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విచారణ జరిపే అవకాశం ఉంది.

## ప్రపంచ శాంతికి ఎదురయ్యే సవాళ్ల పరిష్కారానికి కృషి చేయాలి

**- అంతర్జాతీయ సంస్థలకు ప్రధాని మోదీ సూచన**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ సంస్థలు ప్రపంచశాంతికి ఎదురయ్యే సవాళ్ల పరిష్కారానికి కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో సుస్థిర, సుదీర్ఘ శాంతి కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఆస్ట్రియా ఛాన్సెలర్ క్రిస్టియన్ స్టాకర్‌తో కలిసి ప్రధాని మోదీ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యుద్ధ క్షేత్రాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం ప్రపంచ దేశాలపై పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని దేశాల యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. ఈ యుద్ధం ప్రభావం ప్రజల జీవన విధానంపై పడుతోందని అన్నారు. ఉక్రెయిన్ లేదా పశ్చిమాసియా ఏదైనా సమస్య శాశ్వతంగా పరిష్కారమై, శాంతి, సుస్థిరత కావాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. సవాళ్లను ఎదుర్కోవడానికి సరికొత్త సంస్కరణలు చేపట్టవలసి ఉందని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను తుదముట్టించడం కూడా అవసరమని అన్నారు. ఆస్ట్రియా ఛాన్సెలర్ రాకతో దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత భారత్‌లో వాణిజ్య పెట్టుబడుల రంగంలో నూతనోత్సాహం మొదలైందని అన్నారు. భారత్-ఈయూ మధ్య కొత్త ఒప్పందాలతో సువర్ణాధ్యాయం ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588